
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

జనతాగ్యారేజ్

# 'పువ్వు' నవ్వింది.. 'ఛీ'పురు కల చెదిరింది!

- కేజ్రీవాలూ ఓడిపాయె!
- ఢిల్లీ గద్దె బీజేపీదే
- నిజమైన ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు
- ఫలించిన టీడీపీ నేతల ప్రచారం
- అడ్డం తిరిగిన అరెస్టు సెంటిమెంట్
- కేజ్రీవాల్ జైలుకు వెళ్లినా గెలిపించని ఢిల్లీ ఓటరు
- బాబును జైలుకు పంపారన్న ఆగ్రహంతో జగన్‌ను ఓడించిన ఏపీ ఓటరు
- ఢిల్లీ ప్రజల 'మందు'చూపు
- ఓటమిలో కాంగ్రెస్ తగ్గేదేలే!
- ఉత్తరాదిని బీజేపీ ఉరకలు
- కాషాయమయమవుతున్న భారత్

(మార్తి సుబ్రహ్మణ్యం)



ఢిల్లీ ప్రజల 'మందు'చూపు ఆమ్‌ఆద్మీని చీపురుపట్టి ఊడ్చేసింది. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికల్లో అన్ని పార్టీలనూ చీపురుతో ఊడ్చేసిన ఆప్‌ను...తాజా ఎన్నికల్లో అదే చీపురుతో ఊడ్చేశారు. ఇక కాంగ్రెస్ ఓటమి పరంపర ఢిల్లీలోనూ విజయవంతంగా కొనసాగింది. ఆ పార్టీ ఓటమిలో ఎక్కడా తగ్గేదేలేనని రాహుల్ గడ్డం కింద చెయ్యి పెట్టి మరీ నిరూపించారు. ఇక జైలుకు వెళ్లిన ప్రతివాడూ సీఎం కాలేడన్నది, ఢిల్లీ ఎన్నిక ఫలితం తేల్చింది. జైలు సెంటిమెంటు ఢిల్లీలో అడ్డం తిరిగింది. లిక్కర్ కేసులో ఆప్ అధినేత కేజ్రీవాల్ జైలుకు వెళ్లినా ఓటరు కరుణించలేదు.

జైలు సెంటిమెంటు వర్కవుటవుతుందన్న నేతల అంచనాలు అడ్డం తిరిగాయి. అదే ఏపీలో ఎన్నికల ముందు.. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును జైలుకు పంపిన జగన్, ఎన్నికల్లో 'ఫలితం' అనుభవించారు. సో.. ఆధునిక రాజకీయాల్లో జైలు సెంటిమెంటుకు, ఓట్ల చింతకాయలు రాలవని తేలిపోయింది. మొత్తంగా ఢిల్లీలో పువ్వు నవ్వింది.. చీపురు చితికింది!

ఢిల్లీలో కమలవికాసం బీజేపీకి వెయ్యేనుగుల బలం. దాదాపు 26 ఏళ్ల తర్వాత దక్కిన అపురూప విజయమిది. దేశంలో కమల వికాసంపై ఎలాంటి ఆందోళన లేకపోయినా, దేశ రాజధాని ఢిల్లీలోనే పార్టీకి దిక్కు లేకపోవ డమనే లోటు, నిన్నటి వరకూ కమలనాధులను వెంటాడేది. రచ్చ గెలిచి ఇంట గెలవని బెంగ ఇక ఈ ఎన్నికలతో తీరినట్లే. ఇక బీజేపీ వ్యూహకర్తల తర్వాత అడుగులు కాంగ్రెస్, కాంగ్రేసేతర రాష్ట్రాలపైనే వేయడం ఖాయం.

మోదీ-షా ద్వయం ఎట్టకేలకూ ఢిల్లీలో బీజేపీని గద్దెనెక్కించింది. నడ్డా జమానాలో ఢిల్లీని బీజేపీ ఖాతాలో వేయడమూ ఒక చరిత్రనే. వాజపేయి జమానాలో ఢిల్లీలో విరబూసిన కమలం.. ఆ తర్వాత వాడిపోయింది. కాంగ్రెస్ సీఎం షీలా దీక్షిత్ ఇమేజీ ముందు కమలం తెరమరుగయింది. ఆ తర్వాత వచ్చిన ఆప్ ధాటికి కమలం ఉనికి ప్రశార్ధకంగా మారింది. తాజా ఫలితాలు ఆ చేదు అనుభవాలను మరిచేలా చేసేవే.

అయితే బీజేపీ సాధించిన ఈ విజయం వెన కాంగ్రెస్ కష్టం కూడా లేకపోలేదు. ఆప్‌తో పొత్తు లేకుండా విడిగా పోటీచేసిన కాంగ్రెస్.. ఆప్‌ను ముంచి, బీజేపీని పెంచింది. అందుకు మోదీ-షాలు, తిరుగులేని వ్యూహరచయిత రాహులబ్బాయికి కృతజ్ఞతలు చెప్పాల్సిందే. అయినప్పటికీ బాగా కష్టపడి, శ్రమపడి, కిందపడి, పైనపడి కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును పెంచుకోవడం చిన్నా చితకా విషయమేమీ కాదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 6.37 శాతం ఓట్లు రాగా, ఆప్‌నకు 43.30 శాతం వచ్చింది. అదే బీజేపీకి 46.75 శాతం ఓట్లు వచ్చాయి. అంటే దీన్నిబట్టి ఆప్-కాంగ్రెస్ కలిస్తే, బీజేపీ పుట్టిమునిగేదన్నది మెడపై తల ఉన్న ఎవరికైనా అర్ధమవుతుంది. ఒక్క రాహుల్‌గాంధీకి తప్ప!


అలాంటి అవకాశం ఇవ్వడం ఇష్టం లేని కాంగ్రెస్, ఆప్‌తో పొత్తు పెట్టుకోలేదు. అందువల్ల రాహుల్‌కు బీజేపీ రుణపడి తీరాల్సిందే. అప్పటికి ఆ పార్టీకి అదే ఎక్కువ. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి.. కాంగ్రెస్ హామీలు నెరవేర్చే బాధ్యత నాదని గొంతుచించుకుని, నెత్తీనోరూ కొట్టుకున్నా ఢిల్లీ ఓటరు కరుణించకపోవడం దయనీయమే. బహుశా రేవంత్‌కు ఢిల్లీ ఓటరు అంత రిస్కు ఇవ్వదలచుకోలేదేమో?!

మహేష్ సినిమా 'ఒక్కడు'..లో తెల్లచొక్కా, తెల్లలుంగీ కట్టుకున్నవాడంతా ఫ్యాక్షనిస్టు కాలేడన్నట్లు.. జైలుకు వెళ్లిన ప్రతివాడూ సీఎం కాలేరన్న సత్యాన్ని, ఢిల్లీ ఎన్నికలు చాటిచెప్పాయి. జగన్ జైలుకు వెళ్లివచ్చిన తర్వాతనే సీఎం అయ్యారు. రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లిన వచ్చిన తర్వాతనే సీఎం అయ్యారు. చంద్రబాబు జైలుకు వెళ్లిన తర్వాతనే మళ్లీ సీఎం అయ్యారు. సో.. లిక్కర్ కేసులో అరెస్టయి జైలుపాలైన కేజ్రీవాల్ కూడా, సీఎం అవడం ఖాయమని కొన్ని రాజకీయ కోయిలలు..

మిగతా.. 2లో

# ప్రధానిపై నమ్మకంతోనే ఢిల్లీలో బీజేపీకి పట్టం

- ఢిల్లీ ప్రజల ఆకాంక్షలను ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదు
- సంక్షేమం పేరుతో అవినీతి చేస్తున్నవారిని ప్రజలు తిరస్కరిస్తున్నారు.
- సమర్థ, సుస్థిర, విజనరీ పాలనతోనే ప్రజల జీవితాల్లో మార్పులు
- కంటిన్యుటీ ఆఫ్ గవర్నమెంట్‌తో తిరుగులేని విజయాలు.. ఇది చరిత్ర చెపుతున్న వాస్తవం
- ఒకే పార్టీ, ఒకే నేత వరుసగా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉత్తమ ఫలితాలు
- 2047 నాటికి దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం మన ఏపీలోనే
- విలువలు లేని వారు విలువల గురించి సబబు కాదు
- ప్రజలిచ్చిన తీర్పును జగన్ గౌరవించడం లేదు...అహంకారంతో వ్యవహరిస్తున్నారు
- ప్రజల సౌకర్యార్థం తెచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌పైనా నోటికొచ్చిన మాటలు - మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయంపై హర్షం వ్యక్తం చేసిన సీఎం



**అమరావతి:** ఢిల్లీ ప్రజలు బీజేపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారు. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వానికి, సుస్థిర పాలనకు పట్టం కట్టారు. ఇది దేశ ప్రజలందరి గెలుపు. గత ఐదేళ్లలో ఏపీలో, ఢిల్లీలోని ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌పై కాటేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

ఉండవల్లి నివాసంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపుపై హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని మోదీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మనదేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు.

### పీపుల్స్ ఫస్ట్ నినాదానికి ఢిల్లీ ఫలితాలు ఉదాహరణ

ప్రపంచంలో ఎక్కడికిపోయిన మనది భారత దేశం అంటాము. ఢిల్లీ రాజధాని అని చెబుతాము. ఎవరైనా సరే మంచి భవిష్యత్ , అవకాశాల కోసం రాష్ట్ర రాజధాని, దేశ రాజధానికి వెళ్లాలనుకుంటారు. కానీ వెదర్ పొల్యూషన్ , పొలిటికల్ పొల్యషన్ కారణంగా ప్రజలు ఢిల్లీకి వెళ్లడం మానేసి ఇతర ప్రాంతాలకు వెళతున్నారు. ఒకప్పుడు ప్రతిరోజూ బీహార్ నుంచి ఢిల్లీకి కార్మికులు వెళ్లేందుకు ట్రైన్ ఉండేది. కొన్నేళ్లుగా వారు ఢిల్లీకి రావడంలేదు. ఒక్కోసారి పరిస్థితులు తారుమారు అవుతాయి అనడానికి ఢిల్లీనే ఉదాహరణ. ప్రపంచంలో ఎక్కడైన పీపుల్స్ ఫస్ట్ నినాదమే పనిచేస్తుందనడానికి ఈ ఢిల్లీ ఎన్నికలే ఉదాహరణ.

అభివృద్ధి జరిగితే సంపద సృష్టించవచ్చు. సంపద వస్తే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆ ఆదాయం ఖర్చు పెడితే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవచ్చు. తలసరి ఆదాయం పెంచి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచవచ్చు. గుడ్ గవర్నెన్స్, గుడ్ పాలిటిక్స్ ఎంతో ముఖ్యం. మన దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించి 34 సంవత్సరాలు అయింది.

అంతకుముందు ఢిల్లీ రాజధానిగా బ్రిటీష్ పాలన అమలయ్యేది.మద్రాసు, కలకత్తా ఇలా ప్రెసిడెన్సీలు ఉండేవి. హైదరాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు ఉండేవి.

మిగతా.. 2లో

# జగనన్నా.. నీ సంగతి విజయసాయి అంతా చెప్పారు!

- నువ్వే నన్ను తిట్టమని ఒత్తిడి చేసినట్లు సాయిరెడ్డి చెప్పారు
- నువ్వు క్యారక్టర్ గురించి మాట్లాడటం సిగ్గుచేటు
- విజయసాయి భేటీ గుట్టు విప్పిన షర్మిల
- 'మహానాడు' చెప్పిందే అక్షరసత్యమని తేల్చిన షర్మిల



మహానాడు

సారీ పాప.. జగన్ తిట్టమంటేనే

నిన్ను తిట్టా!

**అమరావతి:** వైసీపీకి రాజీనామా చేసిన మాజీ ఎంపి విజయసాయిరెడ్డి-తనకు మధ్య జరిగిన భేటీలో ఏం జరిగిందో జగన్ చెల్లెలు, ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి గుట్టు విప్పారు. జగన్ పిలిచి నన్ను తిట్టమని ఒత్తిడి చేస్తేనే సాయిరెడ్డి నన్ను తిట్టిన సంగతి కూడా చెప్పారు. సొంత చెల్లి కారెక్టర్‌పై దుష్ప్రచారం చేసిన నువ్వు.. మేనల్లుడు, మేనకోడళ్ల

మిగతా.. 2లో

# నయా నగరం చూడబోతున్నారు!

- హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్‌కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చు
- విజయోత్సవ సభలో ప్రధాని నరేంద్ర మోదీ



**ఢిల్లీ:** ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు.

హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్‌లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు వివరించారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు.

ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు. అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది.

మిగతా.. 2లో





# ఉత్తరాదిలో ఏపీ కూటమి నేతల హవా

**న్యూఢిల్లీ, మహానాడు:** ఉత్తరాదిలో ఏపీ కూటమి నేతల హవా కొనసాగుతోంది. మొన్న మహారాష్ట్రలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం చేయగా, అక్కడ బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. నిన్న ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరఫున ప్రచారం చేయగా... ఇప్పుడు బీజేపీ భారీ ఆధిక్యంతో ప్రభుత్వం ఏర్పాటు దిశగా దూసుకెళుతోంది. దీంతో మన నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమికి మద్దతుగా గతంలో జనసేనాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా లాతూర్, షోలాపూర్, పుణే, డెగ్లూర్, బల్లార్ పూర్ లలో ప్రచారం చేశారు. ఆయన క్యాంపెయిన్ నిర్వహించిన నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి విజయఢంకా మోగించింది.

ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున సీఎం చంద్రబాబు ప్రచారం చేశారు. ప్రధానంగా తెలుగు వాళ్లు ప్రభావితం చేసే నియోజకవర్గాలలో ఆయన పర్యటించారు. చంద్రబాబు క్యాంపెయిన్ చేసిన సహద్ర, షాదారా, సంగం విహార్, విశ్వాస్ నగర్ వంటి ప్రాంతాల్లో కాషాయ పార్టీ విరబూసింది.



06 రేవంత్‌కు రివర్స్ రిజల్ట్!



03 బీసీ హాస్టళ్లలో టెన్త్‌లో 100 శాతం రిజల్ట్ రావాల్సిందే



05 ఢిల్లీ బాద్షా బీజేపీ!



07 రేవంత్ రెడ్డి ఐరన్ లెగ్ సీఎం



04 కేజ్రీవాల్ పతనానికి కారణాలు వేయి!

# ఆప్ అపాయాన్ని చిమ్మేశారు!

ఆప్ అపాయాన్ని చిమ్మేశారు! దిల్లీ ప్రజ తప్పు తెలుసుకుంది. తన తప్పును దిద్దుకుంది. దిల్లీ తప్పు నుంచి తేరుకుంది. తెప్పరిల్లింది. దిల్లీ ముప్పును తప్పించుకుంది!


ఎన్నికల్లో ఆప్ ఓడిపోయింది. బీజేపీ గెలిచింది. అనుచితమైన ఉచితాలు, నమ్మడం, ఏదో అనుకోవడం, మోసపోవడం, భ్రమించడం నుంచి బయట పడి దిల్లీ ప్రజ కేజ్రీవాల్‌ను చావు దెబ్బకొట్టింది. జాతీయతా భావంతోనూ, దేశ భద్రత కోసమూనూ, అభివృద్ధి కోసమూనూ దిల్లీ ప్రజ బీజేపీని గెలిపించింది. ఈ దిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం దేశానికి ఎంతో అవసరం.

ఆంధ్ర, హరియాణా, మహారాష్ట్ర ఈ మూడింటి తరువాత ఏకీకృతమైన హిందువుల ఓటు దిల్లీలో బీజేపీని గెలిపించింది. ఇది శుభ పరిణామం. దేశానికి శ్రేయస్కరమైన పరిణామం.

దేశ విచ్ఛిన్నకర శక్తులు, విదేశీ మతోన్మాదం, విదేశాల మాఫియాలు, అమెరికన్ డీప్ స్టేట్, కమ్యూనిస్టులు, కాంగ్రెస్, మేధావర్గం వీటన్నింటినీ దిల్లీ ప్రజ ఓడించింది!

కేజ్రీవాల్ మార్క్ రాజకీయం దేశంలో ఇక పనిచేయదు. 'దేశానికే అపాయకరమైన రాజకీయ నాయకుల్లో ప్రథమ శ్రేణి వ్యక్తి కేజ్రీవాల్' అని అతడిపై ఉన్న కేసులు, అతడి మాటలు, అతడి తీరు, అతడిపై ఉన్న అభియోగాలు దేశ పౌరులకు గట్టిగా తెలియజేస్తున్నాయి. ఆప్ ఓడిపోవడం మాత్రమే కాదు కేజ్రీవాల్ స్వయంగా ఓడిపోయాడు. అతడే ఓడిపోవడం అతడి గురించి ప్రజలకు తెలియాల్సిన నిజం తెలిసిపోయింది అన్న వాస్తవాన్ని తేటతెల్లం చేస్తోంది. ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడు అరెస్ట్ అయితే ఆ తరువాత జరిగే ఎన్నికల్లో అతడు ప్రజా సానుభూతితో గెలవడం మనం చూశాం. కానీ, అందుకు విరుద్ధంగా ఈ ఎన్నికల్లో కేజ్రీవాల్ ఓడిపోయాడు! 'కేజ్రీవాల్ దేశానికే హానికరమైన వ్యక్తి' అని బాగానూ, సరిగ్గానూ గ్రహించారు కనుకనే దిల్లీ హిందు-ఓటర్లు అతణ్ణి ఓడించారు అని అర్థం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. మెదడు మామూలుగా పనిచేస్తూ ఉన్న ఏ వ్యక్తికైనా ఈ వాస్తవం అవగతం అవుతుంది.

'అవినీతి... అరెస్ట్ అయింది' అని అరవింద్ కేజ్రీవాల్



అరెస్ట్ ఐనందుకు 2024 మార్చి 3న నేను నా మాటగా చెప్పాను. 'అవినీతి, దేశ ద్రోహం... ప్రజ కాళ్లతో బలంగా తన్నబడింది' అని ఇప్పుడు క్షేత్ర వాస్తవంగా తెలియవస్తోంది.

ఆమ్ అద్మీ పార్టీ మొదలైనప్పుడు చెన్నైలో నన్ను కొందరు అడిగారు... "ఆ పార్టీలో చేరతావా" అని, నన్ను చిన్నప్పటి నుంచీ ఎరిగిన పోలీస్ ఆఫీసర్లు, ప్రభుత్వ సెక్రటరీలు ఆ పార్టీలో చేరమని నాకు సూచన చేశారు.

"దేశంలోని ఏ ఇతర పార్టీ కన్నా ఆమ్ ఆద్మీ అపాయకరమైందిగా ఉండబోతోంది" అన్నాను అప్పుడు నేను. కాలక్రమంలో ఆ పార్టీ గురించీ, అరవింద్ కేజ్రీవాల్ గురించీ దేశ ప్రజలకు తెలిసిపోయింది, తెలియవస్తోంది, ఇంకా తెలుస్తూనే ఉంటుంది...

అప్పుడు కేజ్రీవాల్ అరెస్ట్ దేశానికి ఒక సరైన సందేశం. ఇదుగో ఇప్పుడు కేజ్రీవాల్ ఓటమి దేశానికి విలువైన సందేశం.

కాంగ్రెస్ పార్టీని ప్రజ పూర్తిగా తిరస్కరించింది. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అభిమానులు, ఇప్పుడు మొహాలు ఎక్కడ పెట్టుకుంటారు? కాంగ్రెస్ పార్టీ సంగతి సరేసరి. రాహుల్ గాంధీ అభిమానులు, సానుభూతి పరులు వాస్తవాల్ని అవగతం చేసుకుని సిగ్గుపడడం నేర్చుకోవాలి.

వాస్తవాల్ని జీర్ణించుకోలేక, దేశం అన్న భావన లేక, దేశ ప్రజా తీర్పును గౌరవించక, అసలు ప్రజలు అన్న చింతనే లేక మన తెలుగు టీవీల, ఎడిట్ పేజీల మేధావులు తమ విశ్లేషణల శ్లేష్మంలో మునిగి పురుగుల్లా గోల చేయడం ఉండనే ఉంటుంది. ఈగల, దోమల రొద, మొరుగుళ్లు, ఊళలు మనకు వద్దన్నా వినిపిస్తూనే ఉంటాయి.

ఈసారి కూడా ఆప్ గెలిచి ఉంటే దేశ ద్వేష, దేశ ద్రోహ శక్తుల వల్ల దేశంలో పెనుహాని మూగేది. ఈ ఎన్నికల్లో ఆప్ ఓడిపోవడం దేశానికి అత్యవసరం. దిల్లీ హిందూ ప్రజ తమ ఓటుతో దేశానికి అత్యవసరమైన బీజేపీ విజయాన్ని సాధించింది. దిల్లీ హిందూ ప్రజకు దేశం మొత్తం కృతజ్ఞత తెలపాలి.

మిగతా.. 2లో

## విశ్వసనీయత - పెట్టుబడులు - జీవిత పాఠాలు

ఉమ్మడి ఆంధ్రాలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 2008లో మన్మోహన్ సింగ్ ను ఒప్పించి ప్రకటింపజేశాడు ఈ మన్నవరం వద్ద బెల్ కంపెనీని.మన రెడ్డి తెస్తున్న బెల్ కంపెనీతో, అక్కడ ధరలు పెరిగి కోటీశ్వరులు అవుతామని ఎకరా 25 లక్షలకు కొన్నారు. ఐటీ కంపెనీలలో పనిచేసేవారు పర్సనల్ లోన్లు పెట్టి కొన్నారు. ఈఎంఐలు కట్టి లోన్లు తీర్చారు. 15 ఏళ్లు అయినా కట్టిన దాని అసలు, బ్యాంకు వడ్డీకి రాకుండా నష్టపోయారు..



అనంతపురంలో లేపాక్షి నాలెడ్జ్ హబ్ లో ఒక మంద, అదే అనంతలో సైన్స్ సిటీ దగ్గర మరో మంద కొని ఇలాగే నష్టపోయారు. వాన్ పిక్ దగ్గర మరో మంద నష్టపోయారు.. అక్కడ హైప్, సాక్షి బిల్డప్ తో పెరిగిన రేట్లల్లో కొని తీవ్ర నష్టాలు. తీరని నష్టాలు. జీవిత పాఠాలు..

గాలి జనార్ధన్ రెడ్డి ఐరన్ ఓర్ ట్రాన్స్పోర్ట్ కోసం వాహనాలు కొన్నవారు, ఈఎంలు కట్టలేక వాహనాలు వదిలేసుకొన్నారు.. విభజన తరువాత సాక్షిలో దొనకొండకు హైప్ ఇచ్చారు. అక్కడ కొన్న వాళ్లు నెత్తిన గుడ్డ వేసుకున్నారు. అప్పటి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాం నుండి జగన్ వరకు.. ఎక్కడ ఏమి వస్తుందని చెప్పినా.. ఎవడూ నమ్మి పైసా పెట్టుబడి పెట్టేవారు కాదు.

ఆ జీవిత పాఠాలతో బుద్ధి వచ్చి, జగన్ వచ్చాక, వైజాగ్ రాజధాని అన్నా.. కర్నూలు జుడిషియల్ రాజధాని అన్నా.. ఎవరూ రూపాయి పెట్టుబడి పెట్టలేదు. జగన్ అమరావతిలో వేస్తానన్న ప్లాట్ల వెంచర్లను ఎవడూ దేకలేదు. ఉచితంగా వస్తుందని జగనన్న అడవి, గుట్ట, చెరువు కాలనీలలో సెంటు స్థలాలు తీసుకొని, ఇళ్లు కట్టకపోతే రద్దు అవుతుందని బెదిరిస్తే పునాదుల నుండి స్లాబుల వరకు వేసుకుని అక్కడ నివాసాలకు మారలేక తమను తాము బూతులు తిట్టుకొనేవారికి లెక్కలేదు.

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హైటెక్ సిటీ కట్టేటప్పుడు భూములు కొన్న వారు కోటీశ్వరులు అయ్యారు. కియా చుట్టుపక్కల కొన్న వారు డబ్బులు కళ్లజూశారు. అమరావతి ప్రకటన తరువాత ఎకరం తక్కువలో 75 లక్షల నుండి కోటి వరకు పెట్టి, నలుగురు ఐదు మంది కలిసి కొన్నవాళ్లు ఇప్పుడు 5 కోట్ల నుండి 8 కోట్ల వరకు కళ్లజూస్తున్నారు. అమరావతిలో 2014-19 మధ్య హ్యాపీ నెస్ట్ అపార్టుమెంట్లు ప్రకటిస్తే జనం ఎలా ఎగబడ్డారో మనం చూశాం.

ఎకరా ఐదు లక్షలు కూడా చెయ్యని సీమలో పొలాలు, చంద్రబాబు హయాంలో కుప్పం వరకు కాలువలు తీసి, తంబలపల్లి వరకు నీరు వదిలి చెరువులు నింపేసరికి, పది లక్షలకు పైగా పెరిగాయి లక్షలాది ఎకరాల రైతుల పొలాలు..

కర్ణాటక బోర్డర్ నుండి చిత్తూరుకు నాలుగువరసల రహదారి పక్కన, చిత్తూరు నుండి నాయుడుపేట వరకు డీపీఆర్ చేయించి వేసిన 6 లేన్ల రహదారి ప్రక్కల కోటీశ్వరులు అయ్యారు లక్షలాదిమంది. అమరావతి నుండి కృష్ణా నది మీద ప్లాన్ చేసిన వంతెనతో కొన్న వారి భూములు, ఇటీవల అది పూర్తవుతున్నందు వలన అవతల కూడా భారీగా పెరిగాయి. పట్టిసీమ పొలాల రేట్లు పెరిగాయి. రాష్ట్రం అంతా చంద్రబాబును నమ్మిన వాళ్లు, లక్షల్లో కోటీశ్వరులు అయ్యారు. చదువుకోండి అని ఆయన కట్టి చూపించిన హైటెక్ సిటీ ఉద్యోగాలలో నమ్మి ఇంజినీరింగ్ చదివిన ఒక తరం కోటీశ్వరులు అయ్యారు..దేశంలో ఎక్కడా.. ఏ రాష్ట్ర కుటుంబాలు, ప్రజలు కూడా ఇంత పెద్ద మొత్తంలో కోటీశ్వరులు కాలేదు.

డ్వాక్రాలో చేరండి అంటే చేరి స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకొన్న మహిళలు లక్షాధికారులు అయ్యారు. ముసలోళ్లు అనే ఈసడింపులు స్థానంలో, పెరిగిన పెన్షన్లతో ఇంటింటా గౌరవాలు.

జగన్‌ని నమ్మి వాలంటీర్లు, ఫిష్ ఆంధ్రా, వైన్ షాపుల ఉద్యోగాలలో చేరి జీవితాలను నాశనం చేసుకొన్నారు వేలాదిమంది.

ఏఐ, నేచురల్ ఫార్మింగ్ నుండి చంద్రబాబు ఏమి చెబుతాడు అని రిక్కించి వింటున్నాయి లక్షలాది కుటుంబాలు.

ఆయన్ను నమ్మితే బాగుపడతాం అనే భరోసాకు వారికి తెలిసిన వారే వారికి సాక్ష్యం.

ఇంతటితో విశ్వసనీయత అనే డప్పుకు నిజమైన విశ్వసనీయత అంటే ఏమిటి అనే పాఠం సమాప్తం.



- ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి
చైర్మన్, జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్

## నయా నగరం చూడబోతున్నారు!

మొదటి పేజీ తరువాయి..

కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ అంటూ ప్రసంగించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు.

## జగనన్నా.. నీ సంగతి విజయసాయి అంతా చెప్పారు!

మొదటి పేజీ తరువాయి..

ఆస్తులు కొట్టేయాలని చూసిన నువ్వు కూడా, క్యారక్టర్ గురించి మాట్లాడటం అసహ్యంగా ఉందంటూ షర్మిల.. తన అన్న జగన్‌ను దునుమాడారు. ఆ ప్రకారంగా షర్మిల-సాయిరెడ్డి భేటీలో జరిగిన సంభాషణ నిజమేనంటూ మహానాడులో వచ్చిన కథనాన్ని, షర్మిల తన వ్యాఖ్యల ద్వారా స్పష్టం చేయటం విశేషం. 'సారీ పాప.. జగన్ తిట్టమంటేనే నిన్ను తిట్టా' అన్న శీర్షికతో.. సోమవారం 'మహానాడు'లో ప్రత్యేక వార్తా కథనం వెలువడిన విషయం తెలిసిందే. షర్మిల తాజా ప్రెస్‌మీట్‌లో వెల్లడించిన అంశాలు 'మహానాడు' కథనాన్ని నిజం చేశాయి. ప్రెస్‌మీట్‌లో షర్మిల ఏమన్నారంటే.. విజయసాయిరెడ్డితో చాలా అంశాలు మాట్లాడాం.జగన్మోహన్ రెడ్డి వల్ల పడిన ఇబ్బందులు ఆయన చెప్పారు.నా బిడ్డలకు సంబంధించిన విషయం మాత్రం నేను చెబుతా. షేర్స్ తనకే చెందాలంటూ నా మీద, నా తల్లి మీద కేసు వేశారు. అందుకే నేను వైఎస్ ఆనాడు అన్న మాటలు చెప్పాను.

విజయసాయిరెడ్డితో జగనే ప్రెస్ మీట్ పెట్టించి నా మాటలు అబద్ధాలు అని చెప్పించారు. ఆ తర్వాత సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాటలు అబద్ధమని విజయమ్మ లేఖ రాసి చెప్పారు. ఆ తర్వాత కూడా జగన్.. విజయసాయిరెడ్డిపై ఒత్తిడి తెచ్చారంట.ఆయన అంగీకరించ కుంటే సుబ్బారెడ్డితో మాట్లాడించారు

వైఎస్ఆర్ బిడ్డ, తోడబుట్టిన చెల్లి అని కూడా చూడకుండా జగన్ దిగజారిపోయారు.నా క్యారెక్టర్‌పై నీచంగా మాట్లాడించారు. క్యారెక్టర్ గురించి ఇటీవల పెద్ద పెద్ద డైలాగులు చెప్పిన జగన్.. క్యారెక్టర్ అంటే ఏంటో మరచిపోయారు.


వైఎస్ఆర్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిరెడ్డిపై ఒత్తిడి తెచ్చారు.పరువు పోతుంది.. వదిలేయండి అన్నా జగన్ ఊరుకోలేదు.ఏ అబద్ధాలు ఎలా చెప్పాలో జగన్ చెబితే.. విజయసాయి రెడ్డి రాసుకున్నారంట. ఇదీ జగన్మోహన్ రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్. మేనకోడలు, మేనల్లుడు ఆస్తులు కాజేయాలని జగన్ కుట్రలు చేశారు :

## ఆప్ అపాయాన్ని చిమ్మేశారు!

మొదటి పేజీ తరువాయి..

'ముస్లీమ్ సంతుష్టీకరణ ఓడిపోయింది'.. ఈ దిల్లీ ఎన్నికల్లో ముస్లీమ్ సంతుష్టీకరణ దారుణంగా ఓడిపోయింది. ఈ పరిణామాన్ని ఇతర రాష్ట్రాల రాజకీయ నాయకులు సరిగ్గా అర్థం చేసుకోవాలి. 'దేశంలో హిందూ ఓటు ఏకీకృతం అవుతోంది' అన్న క్షేత్ర వాస్తవాన్ని అవగతం చేసుకోవాలి.

విదేశీ మత సంతుష్టీకరణ కాదు 'హిందూ ప్రజ సంతుష్టీకరణ, హిందువుల భద్రత, సుస్థిరత, అభివృద్ధి, అవినీతి రాహిత్యం ఇవి ఇవాళ దేశ అవసరాలు' అని దిల్లీ ప్రజ తన తీర్పుతో రాజకీయ పార్టీలకు గొప్ప సందేశాన్ని ఇచ్చింది.



- రోచిష్మాన్, 9444012279

## ఐదేళ్ల విధ్వంసాన్ని చక్కదిద్దే బాటలో కూటమి పాలన

- ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులను బలపరచండి
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం: ఐదేళ్ల వైకాపా పాలనతో జరిగిన ఆర్థిక నష్టాన్ని ఏడు మాసాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చక్కదిద్దే విధంగా పాలన సాగిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా రామచంద్రపురం హౌసింగ్ బోర్డు కాలనీలో మంత్రి సుభాష్ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న మంచి నాయకుడు, ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కూటమి ప్రభుత్వానికి మద్దతును కొనసాగించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు విజన్ -2047 నినాదంతో



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వెళుతున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి విద్యావంతులు,ప్రజలు మద్దతు, సహకారం అవసరమని అన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.







అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. వధూవరులు మనోజ్ రెడ్డి, సుమేఘారెడ్డిలను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు

## కేజ్రీవాల్ ఎందుకు ఓడిపోయాడు?

### - రియలైజ్ అయింది బాబు ఒక్కరే..



బీజేపీ ఓటర్లను మైక్రో లెవెల్ లో తనకు మాత్రమే సాధ్యమైన తిరుగులేని పోల్ మేనేజ్మెంట్ చేసింది. నాగపూర్ నుండి సుమారు 50 వేలకు పైగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఢిల్లీ ఓటర్లను ప్రభావితం చేయడానికి సుమారు ఆరు నెలలకు పైగా శ్రమించడానికి వచ్చారని సమాచారం...

ప్రభుత్వంపై వ్యతిరేకతతో 2012 మొదలు.. ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం చేస్తే, 2015లో అధికారంలోకి వచ్చింది. 2025 వరకూ కొనసాగించింది. ఎంతోకొంత ప్రభుత్వ వ్యతిరేక ఓటింగ్ పెరుగుతూనే ఉంటుంది. ఇది ఏ పార్టీకైనా తప్పదు..

కేజ్రీవాల్ నాయకత్వంలో ఆప్ మధ్యతరగతి అసంతృప్తి నుండి పుట్టిన పార్టీ. కానీ ఇప్పుడు ఆ పార్టీ పూర్తిగా మైనారిటీ వర్గాలు మహిళలు కోసం అన్నట్టు తయారయింది. తాజాగా మోడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆదాయపు పన్ను స్లాబ్స్‌మధ్యతరగతి ప్రజలను బాగానే ఆకట్టుకుంది. వేతన జీవుల నుండి ఫీల్ గుడ్ ఫాక్టర్ తో బీజేపీ పై సానుకూల వాతావరణం పెంచింది. డిల్లిలో మధ్యతరగతి ప్రజలే ఎక్కువ. ఢిల్లీలో బీజేపీ వస్తే ఇచ్చే అన్ని ఉచిత పథకాలు రద్దు అవుతా యని ఆప్ ప్రచారం చేసింది. స్వయంగా మోడీ వచ్చి అన్ని పథకాలు కొనసాగుతాయి. మేము ఇంకా ఎక్కువ ఇస్తాం ఒక చాన్స్ ఇచ్చి చూడండి అని ఆప్ ప్రచారాన్ని బలంగా తిప్పి కొట్టింది.

సంవత్సరాల తరబడి ఆప్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకోవడం వల్ల, అభివృద్ధి కొన్ని అంశాల్లో కుంటుపడిందని న్యూట్రల్ ప్రజలు విసిగి పోయారు. పైన కింద ఒకే ప్రభుత్వం ఉంటే మంచిది అని విసిగిపోయిన డిల్లి ఓటర్లు భావించారు...

రాహుల్ గాంధీకి కాంగ్రెస్కు బిజెపి మనసులో కృతజ్ఞతలు చెప్పొచ్చు. (కేజ్రీవాల్ ఇమేజ్ వ్యక్తిగతంగా దెబ్బ తినడంలో ఇదే మేజర్ పార్ట్.) ఆప్ మరి కాంగ్రెస్ మధ్య పొత్తు లేకపోవడం వల్ల కాంగ్రెస్ పెద్దగా నష్టపోయింది ఏమీ లేదు, కానీ ఆమ్ ఆద్మీ అధికారం నష్టపోయింది. అమ్ అద్మీని కాంగ్రెస్ బీజేపీ బీ టీం అని విమర్శించింది.

రాహుల్ గాంధీ కూడా డైరెక్ట్ గా కేజ్రీవాల్ ని పేరు పెట్టి మరి విమర్శించడం. ముప్పేట దాడిలో బలయ్యాడు కేజ్రీ. గత రెండు సంవత్సరాలుగా ఆప్ రాజకీయగా డిఫెన్స్ లోనే ఉంది. పక్కా ప్లానింగ్ తో ఈ ఎలక్షన్స్ లో ఆప్ ఆట కట్టించారు. అవినీతిని నిర్మూలిస్తామని ఆప్ పాలనను దక్కించుకుంది. అయితే, మద్యం పాలసీ వివాదం, అవినీతి ఆరోపణల కారణంగా, ఆప్ పార్టీ కూడా ఇతర రాజకీయ పార్టీనే అనే భావన ఢిల్లీ ప్రజల్లో కలిగింది.

ఆప్ అవినీతి రహిత స్టేట్మెంట్స్ విని విని.. ఆంధ్రప్రదేశ్ లో జగన్ అవినీతి రహిత స్టేట్మెంట్స్ లాగా విసిగిపోయారు. ఇప్పుడే ప్రకటనల నుండి విముక్తి పొందుతారామో డిల్లి ఓటర్లు! ఎందుకంటే అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ వంటి ప్రముఖ ఆప్ నాయకులు అవినీతి ఆరోపణలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్నారు...

యమునా నదిని క్లీన్ చేస్తా అని ఒకపుడు ఊదరగొట్టాడు కేజ్రీవాల్. వచ్చే ఐదేళ్లలో సగం క్లీన్ చేస్తాం అని మాట ఇచ్చింది. డిల్లికి మచ్చలా ఉన్న పొల్యూషన్ కంట్రోల్ చేయడం లాంటి అంశాల్లో బిజెపి ని నమ్మక తప్పలేదు ఓటర్లకు. ఎందుకంటే కేజ్రీ పదేళ్ళ నుంచి మాట తిప్పుతూనే ఉన్నాడు..

ఊరికే అవసరం ఉన్న లేకపోయినా కేంద్రంలో ఉన్న జాతీయ పార్టీతో గిల్లికజ్జాలు పెట్టుకోవడం.. రాష్ట్రస్థాయి పార్టీలకు నేతలకు రాష్ట్ర అభివృద్ధికి క్షేమం కాదు. నాటి ఎన్టీఆర్, కేసీఆర్ , దేవెగౌడ ,నవీన్ పట్నాయక్, ఇపుడు సరికొత్తగా కేజ్రివాల్ ఈ లిస్టులో చేరారు. రియలైజ్ అయింది బాబు ఒక్కరే.

## ప్రధానిపై నమ్మకంతోనే ఢిల్లీలో బీజేపీకి పట్టం

మొదటి పేజీ తరువాయి..

1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. సంస్కరణలకు ముందు మన గ్రోత్ రేటుపై ప్రపంచం ఎగతాళి చేసేది. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. అందరికీ సమాన అవకాశాలు వచ్చాయి. 1995లో మహారాష్ట్ర స్థూల రాష్ట్ర ఉత్పత్తి 55 బిలియన్ యూస్ డాలర్లు.. అది 2024 నాటికి 490 బిలియన్ యూస్ డాలర్లు అయ్యింది. అంటే 9 రెట్లు వృద్ధి చెందింది.

గుజరాత్ ...24 బిలియన్ యూస్ డాలర్లు కాగా ఇప్పుడు 370 బిలియన్ యూస్ డాలర్లు ...అంటే 15 రెట్లు పెరిగింది. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో 3000 డాలర్ల తలసరి ఆదాయం ఉంది. 1995లో ఆర్థిక సంస్కరణలు రాగానే టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకెళ్లాము. జనాభా ,నియంత్రణపైనా దృష్టి పెట్టాము. పబ్లిక్ పాలసీలు తెచ్చాము. పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడ్డాము. ఐటీని ప్రమోట్ చేశాము. అదే సమయంలో సమర్థ నాయకత్వం, సుస్థిర పాలనతో అభివృద్ధి చేశాము. సుస్థిర పాలన, సమర్థ నాయకత్వంతోనే గుజరాత్‌లో వృద్ధి రేటు పెరిగింది.

1995 నుంచి 2024 వరకు సీఎం వివరించిన వివిధ రాష్ట్రాల జీఎస్డీపీ వివరాలు

### దేశానికి సరైన నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ

మోదీ నాయకత్వంలో మన దేశం అభివృద్ధిలో నెంబర్ వన్ అవుతుంది. కొందరు సంక్షేమం ఇస్తున్నామని మాయమాటలు చెబుతూ అవినీతి చేస్తున్నారు. దీంతో ప్రజలు వారిని తిరస్కరిస్తున్నారు. ప్రశ్నిస్తే ఎదురుదాడు చేయడం, సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా అవమానించడం చేస్తున్నారు. దానికి ఏపీ, ఢిల్లీనే ఉదాహరణ. ఢిల్లీలో సరైన విద్యావకాశాలు లేవు. ఆస్పత్రులు లేవు. మంచినీరు, డ్రైనేజ్ వాటర్ కలిసిపోయే పరిస్థితి. ఢిల్లీ మొత్తం గార్బేజ్ గా మారింది.

యమునా పొల్యూషన్‌తో నిండిపోయింది. ప్రపంచంలోనే పొల్యూటెడ్ సిటీ ఢిల్లీ. ఒకప్పుడు దేశానికి సైన్యమంతా పంజాబ్ నుంచే వచ్చేవారు. దేశానికి కావాల్సిన ధాన్యం, గోధుమలు సరఫరా చేసేవారు. ఆ రాష్ట్రంలో ఐదు నదులు ఉన్నాయి. కానీ నేడు పంజాబ్..డ్రగ్స్ మయమైంది. ప్రతిరోజూ పంజాబ్ నుంచి ఢిల్లీకి క్యాన్సర్ చికిత్స కోసం వచ్చే రోగుల కోసం ఒక రైలే వస్తోంది. 2047 నాటికి రాష్ట్రంలో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉండాలి. 2047 నాటికి రాష్ట్రంలో తలసరి ఆదాయం 42,000 డాలర్లుకు చేరాలి. మంచి నాయకత్వంతో ముందుకెళ్తే 2047 నాటికి మన దేశమే నంబర్‌వన్ గా నిలుస్తుంది. 2047 నాటికి దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం ఏపీలోనే ఉండాలన్నది మా లక్ష్యం. అలాగే రాష్ట్రంలో 15 శాతం వృద్ధిరేటు రావాలి.

### సంపద సృష్టించలేనివారికి బటన్ నొక్కే అర్హత లేదు

ఢిల్లీ ప్రజలు కొంత సమయం తీసుకున్నారు కానీ మన ఏపీ ప్రజలు బటన్ నొక్కే కార్యక్రమానికి విసుగొందారు. గత ఐదేళ్లలో పాలకులు చిన్న, పెద్దా లెక్కలేకుండా ఇష్టానుసారంగా మాట్లాడారు. లిక్కర్‌లో జోక్యం చేసుకున్న కుటుంబాలు బాగుపడవు. అది పాపిష్టి డబ్బు. పేదవారి ఆరోగ్యాన్ని నాశనం చేసి ఎంజాయ్ చేసే అధికారం పాలకులకు లేదు. లిక్కర్ మాఫియాను నడిపారు. వ్యవస్థలను నాశనం చేశారు. దేవతలు ద్యానం చేసిన రిషికొండ ప్రాంతంలో ప్యాలెస్ కట్టుకున్నారు.

ఢిల్లీలోనూ శేషమహల్ కట్టారు. అక్కడా, ఇక్కడా ప్యాలెస్ లోకి వారు వెళ్లలేదు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఓటేసిన పాపానికి కాటేశారు. విధ్వంసం చాలా సులభం. నిర్మాణాత్మకంగా పనిచేయడం చాలా కష్టం. మొత్తం ప్రజల అవకాశాలను సర్వ నాశనం చేశారు. సంపద సృష్టించలేని వ్యక్తులు, ప్రభుత్వ ఆదాయం పెంచలేని వ్యక్తులకు బటన్ నొక్కే అర్హత లేదు. ప్రజలకు సంక్షేమం అందించి , రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి . అదే సుస్థిర పాలన. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలుగా మనందరం ఎన్నికల మేనిఫెస్టో చెప్పాం కాబట్టి ఏం చేసినా పర్లేదు , ఇష్టానుసారంగా మాట్లాడతానంటే కుదరదు.

### వాట్సాప్ గవర్నెన్స్‌పై అనవసర రాద్ధాంతం

మనందరిపై గురుతర బాధ్యత ఉంది. నేను వ్యక్తులను విమర్శించడం లేదు. వారు అవలంభించిన సిద్ధాంతాల వల్ల ప్రజలకు మేలు జరగలేదని చెబుతున్నారు. రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు సేవ చేయడానికి అని నాయకులు గుర్తుంచుకోవాలి. జగన్ రెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగానే గెలిపించారు. ప్రతిపక్ష నేతగా కాదు. విలువలు లేని వారు విలువలపై మాట్లాడటం సబబు కాదు.

నా అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ 60 దేశాల్లో నిరసనలు తెలిపారు. తెలంగాణలోనూ నిరసనలు జరిగాయి. వాటిని అణగదొక్కాలని చూశారు. కానీ ఏమైందో అందరం చూస్తున్నాం. ఒకప్పుడు కమ్యూనిస్టులు బలంగా ఉన్నారు. నేడు ఆదరణ కోల్పోయారు. 1995లో నేను ప్రజలను చైతన్య పరిచాను. నేడు నరేంద్రమోదీ అదే చేస్తున్నారు. నేడు ప్రజలకు సంతృప్తి కలిగే పాలన అందిస్తున్నాను.

ఏ ఆఫీసర్, ఏ కార్యకర్త తప్పు చేసినా నాదే బాధ్యత. సాంకేతికత సాయంతో ఫైల్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని నేను మంత్రులకు చెబితే వక్రీకరించి రాస్తున్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ను కూడా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ప్రజలను మభ్య పెట్టి ఇష్టానుసారంగా పక్కదారి పట్టిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## 'పువ్వు' నవ్వింది.. 'ఛీ'పురు కల చెదిరింది!

మొదటి పేజీ తరువాయి..

తొందరపడి ముందే కూశాయి. కానీ.. ఢిల్లీలో అది వర్కవుట్ కాలేదు. కారణం.. ప్రజల 'మందు'చూపు. లిక్కర్ కేసులో కేజ్రీవాల్ సర్కారు అడ్డగోలుగా దోచేసిందని జనం 'ఫుల్'గా నమ్మినందుకే, ఆయన పార్టీని చీపురుతో ఊడ్చేశారు.

అదే ఏపీ ప్రజలు చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేకపోయారు. ఆయనను అన్యాయంగా అరెస్టు చేసి జైల్లో ఉంచారన్న ఆగ్రహంతో, జగన్ పరాజయాన్ని శాసించారు. జగన్, రేవంత్‌రెడ్డి అరెస్టయిన వెంటనే సీఎంలు కాలేదు.

ఆ మధ్యలో అసెంబ్లీ-లోక్‌సభ ఎన్నికలొచ్చాయి. కానీ చంద్రబాబు మాత్రం జైలుకు వెళ్లిన తర్వాత జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారు. కేజ్రీవాల్ కూడా అదే లెక్కన సీఎం అవుతారన్న అంచనాలు అడ్డం తిరిగాయి.

ఢిల్లీ బీజేపీ విజయం ఖాతాలో టీడీపీ పాత్ర కూడా జమ అవడం కూడా, కూటమి చెలిమికి ఎంతో బలిమి. ఢిల్లీలో తెలుగువారంతా బీజేపీకి జై కొట్టడం వెనుక టీడీపీ పనితనం కనిపించింది.



డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 09, ఫిబ్రవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
03
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 09, ఫిబ్రవరి 2025



## నేత్ర పర్వం... శ్రీ సూర్యనారాయణ మూర్తి, శ్రీ యాజ్ఞవల్క్య మహర్షి కల్యాణం మహోత్సవం

**విశాఖపట్నం, మహానాడు:** నగరంలోని చినముషిడివాడ దరినున్న వెంకటాద్రి ఘాట్ రోడ్డుపై వెలిసిన శ్రీ సూర్యనారాయణ మూర్తి దేవాలయంలో శనివారం పద్మిని, ఉషా ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణమూర్తి, మైత్రేయి, కాత్యాయని సమేత శ్రీ యాజ్ఞవల్క్య మహర్షి కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదమూర్తులు రాపర్తి నరేంద్ర కుమార్ శర్మ నేతృత్వంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీ యాజ్ఞవల్క్య పరిషత్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేదమంత్రాలు మంగళవాద్యాలు నడుమ గణపతి పూజ, విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, అంకురార్పణ, శుభ ముహూర్తం, మంగళసూత్రధారణ, సప్తపది, ప్రతి హెూమం, నీరాజనం, మంత్రపుష్పం వంటి ఘట్టాలతో కమనీయంగా కల్యాణం జరిపించారు.

అనంతరం ప్రసాద వితరణ చేశారు. సూర్యనారాయణమూర్తి, శ్రీ యాజ్ఞవల్క్య మహర్షి కళ్యాణాలు తిలకించిన భక్తులు భక్తి పారవశ్యంతో పులకించారు. వదాన్యుడు కేతవరపు గురుమూర్తి గుప్తా, వేద కుమారి దంపతులు, మేడపాటి కవిత లక్ష్మి, కృష్ణ షణ్ముఖ, నిఖిల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో సంస్థ అధ్యక్షుడు రాపర్తి కన్నా, కార్యదర్శి గంప చక్రవర్తి, పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు గంప గాయత్రి, బొల్లాప్రగడ సూర్యనారాయణమూర్తి, ఆర్. సత్యదేవ్, మల్లెమడుగుల సూర్య నారాయణ మూర్తి, గంప రామకృష్ణ, తారణానందం, తదితరులు పాల్గొన్నారు.

## భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి

- మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణకు రంగం సిద్ధం
- వేగంగా, ప్రామాణికమైన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన రెవిన్యూ యంత్రాంగం
- రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ చీఫ్ కమీషనర్ జయ లక్ష్మి

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది నిరు పేదలకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈజీగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కింది. ఈ పథకానికి సంబంధించి మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ చీఫ్ కమీషనర్ జి.జయ లక్ష్మి తెలిపారు. జిఓ నెంబర్ 30ని అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట భూముల క్రమబద్ధీకరణ చేపడ తామని, ఈ సంవత్సరం డిసెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు.

క్రమబద్ధీకరణకు మేరకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని చీఫ్ కమీషనర్ వివరించారు. తమ పూర్తి వివరాలను నిర్ధశించిన ధ్రువీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్ లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆతేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ఆదేశాల మేరకు సిసిఎల్ఎ అధికారులు అత్యంత వేగంగా, ప్రామాణిక మైన దరఖాస్తు విధానాన్ని మీసేవ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చారు.

150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువను ఉండి 151 నుండి 300 గజాల లోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలి. దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వందశాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుంది. 450 గజాలకు మించిన అక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి ఉంటుంది. అందుకు సిద్ధంగా లేకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది.

లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయబోరన్నారు. లబ్ధిదారులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండకూడదని, నాలుగు చక్రాలు వాహనం ఉండకూడదని జయలక్ష్మి స్పష్టం చేశారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ. 10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా



నిర్ణయించగా, నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు. ఆర్‌సీసీ రూఫ్/ఆస్‌బెస్టాస్ రూఫ్‌తో ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణనలోకి తీసుకుంటామని జయలక్ష్మి వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీస్తారన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను సబ్‌కలెక్టర్, ఆర్‌డీఓకు పంపిస్తారన్నారు. సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టర్‌కు 30 రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చన్నారు. అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను తహసీల్దార్లు ఆ ప్రాంత సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లకు పంపుతారని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జయలక్ష్మి కోరారు.

## బీసీ హాస్టళ్లలో టెన్త్‌లో 100 శాతం రిజల్ట్ రావాల్సిందే

- మంత్రి సవిత

**తిరుపతి, మహానాడు:** కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో బీసీ హాస్టళ్లలో వంద శాతం మేర ఫలితాలు రావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ క్లాస్‌లు నిర్వహించాలని ఆదేశించారు. తిరుపతిలో పద్మావతి గెస్ట్ హౌస్ లో శనివారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. మరో నెల రోజుల్లో జరగనున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థుల ప్రిపరేషన్ విషయమై అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా, పరీక్షలకు సిద్ధమయ్యేలా సన్నద్ధం చేయాలన్నారు. పాఠాలపై అవగాహన కలిగేలే బోధించాలన్నారు. మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలా కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా పదో తరగతిలో ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు.

### నిధుల సమీకరణలో అలసత్వం వద్దు

బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం అందజేసే నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ల్యాడ్స్ నిధుల సేకరించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. సీఎస్ఆర్ ఫండ్స్ కోసం జిల్లా పరిధిలో పరిధిలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాలను కలవాలన్నారు. ఇందుకు కలెక్టర్ ను సంప్రదించాలన్నారు. పార్లమెంట్ సభ్యుల నుంచి ఎంపీ ల్యాడ్స్ నిధులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఎంపీలిచ్చే నిధులతో వారి పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధికి వెచ్చించనున్నట్లు తెలియజేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అందరూ ఎంపీలకు ఎంపీ ల్యాడ్స్ నిధుల కోసం లేఖలు రాసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే కొందరు ఎంపీలు తమ పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధి నిధుల కేటాయింపునకు అంగీకారం



తెలిపారన్నారు. గత బడ్జెట్ లో కేటాయించిన నిధులు వినియోగించి హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. దాతలను సంప్రదించి, విరాళాలు సేకరించి హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని మంత్రి సవిత సూచించారు.

### ఎప్పటికప్పుడు హాస్టళ్లను సందర్శించండి

జిల్లా స్థాయి బీసీ సంక్షేమ శాఖాధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలో ఉన్న హాస్టళ్లను సందర్శించాలని మంత్రి సవిత ఆదేశించారు. తప్పనిసరిగా హాస్టల్ విజిట్స్ చేయాలని, దీనికి సంబంధించిన నివేదిక తనకివ్వాలని స్పష్టంచేశారు. జిల్లాస్థాయి అధికారులు తరుచూ హాస్టళ్లు సందర్శించడం వల్ల వార్డెన్లు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు చెల్లించామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మన చేతిలో ఉందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేయాల్సి ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు.

ఈ సమీక్షా సమావేశంలో బీసీ జిల్లా సంక్షేమ శాఖాధికారి చంద్రశేఖర్, ఏబీసీడబ్ల్యూఈవోలు బి.జ్యోస్న, ఐ.కృష్ణయ్య, కె.లక్ష్మీనారాయణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.









## ఎస్ఐ వంగా శ్రీహరి అరాచకాలను అడ్డుకోండి

- గ్రీవెన్స్‌లో బాధితుల ఫిర్యాదు
- భూ కబ్జాలు, ఆక్రమణపై వెల్లువెత్తిన వినతులు
- అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేసిన పల్లా, పెమ్మసాని, కింజారపు, బీటీ నాయుడు

**మంగళగిరి, మహానాడు:** పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన తోట ఆంజనేయులు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి విన్నవించుకొంటూ.. తాను తోట చంద్రయ్య బంధువునని.. గతంలో వెల్దుర్తి ఎస్ఐగా పనిచేసిన వంగా శ్రీహరి తమను కూడా పార్టీ మారమని తీవ్రంగా ఇబ్బందులు పెట్టారని ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా తమ వద్ద రూ. 1,00,000 తీసుకున్నారని, అతను ప్రస్తుతం పొన్నూరు టౌన్ లో పనిచేస్తున్నారని.. అతని అక్రమాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని తమ డబ్బులు తమకు ఇప్పించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడులకు ఫిర్యాదు చేశారు.

- నంద్యాల జిల్లా, పెరుసోముల గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ సాహెబ్ గ్రీవెన్స్‌లో నేతలకు విజ్ఞప్తి చేస్తూ.. తనకు నంద్యాలలో స్థలం ఉందని అందులో ఐదు సెంట్లను శ్రీనివాసరెడ్డి, తిరుపతి రెడ్డిలు ఆక్రమించుకున్నారని.. వారిపై చర్యలు తీసుకొని తన స్థలాన్ని కబ్జా నుండి విడిపించాలని కోరాడు.
- తమ భూమిని దొప్పర్ల గ్రామ వైసీపీ సర్పంచ్ తప్పుడు పత్రాలతో కబ్జా చేసి వేరేవాళ్లకు అమ్ముకున్నారని.. దీనిపై విచారించి అతనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం దొప్పర్లకు గ్రామానికి చెందిన కొరుపోలు రమణ అభ్యర్థించాడు.
- పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం పమిడిమర్రు గ్రామానికి చెందిన జొన్నలగడ్డ ఇజ్రాయిల్ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తన తాత పేరుమీద ఉన్న భూమిని మాజీ వైసీపీ సర్పంచ్ జక్కిరెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి ఆక్రమించుకొన్నారని.. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని.. దయ చేసి తనకు న్యాయం చేయాలని విన్నవించుకొన్నాడు.
- గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన గడ్డం శివకుమారి విజ్ఞప్తి చేస్తూ.. తనను చంపి తన ఇంటిని ఆక్రమించుకునేందుకు రుద్ర శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాస రావులు యత్నిస్తున్నారని.. వీరిపై గతంలో బైండోవర్ కూడా పెట్టారని ఇప్పుడు వీరివలన తమ కుటుంబానికి ప్రాణహాణి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు చెబితే పట్టించు కోవడంలేదని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి మొరపెట్టుకున్నారు.





- చిత్తూరు జిల్లా, పెద్దపంజాని మండలం రాయలపేట గ్రామానికి చెందిన కె.చంద్రయ్య విజ్ఞప్తి చేస్తూ.. తమ ప్రాంతంలో బాలికల విద్యాభివృద్ధికి జూనియర్ ఉమెన్స్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు.
- తమకు ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో పొలం ఉన్నదని.. దాన్ని ఎమ్మార్వో రాజకుమారి అక్రమంగా తనకు తెలియకుండా మరొకరి పేరుమీదకు మార్చారని.. దీనిపై విచారించి ఆమెపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన కొమ్మినేని పద్మజ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- పల్నాడు జిల్లా, నాదెండ్ల మండలం ఇరపు గ్రామానికి చెందిన పూసపాటి పుల్లారావు, పూసపాటి చంద్రశేఖర్ రావు, పూసపాటి వీరబ్రహంలు గ్రీవెన్స్ లో నేతలకు అభ్యర్థిస్తూ.... తమకు వారసత్వంగా వచ్చిన భూమిని వైసీపీ కబ్జాదారులు ఆక్రమించుకున్నారని.. వారి కబ్జా నుండి తమ భూమిని విడిపించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, ఫిబ్రవరి 2025 ||

# ఆధ్యాత్మికత ఉత్సవాలతో ఐక్యత!

◆ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**తుని, మహానాడు:** ఆధ్యాత్మిక ఉత్సవాలు ప్రజల్లో గల ఐక్యతను, ఆధ్యాత్మికతను చాటిచెబుతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని ఏవీ నగరంలో యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మంత్రిని ఘనంగా సత్కరించి పండిత ఆశీర్వచనం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వరుడు కొలువై ఉన్న ఆంధ్రప్రదేశ్ లో ఆయన ఆశీస్సులతో ప్రజలకు మంచి జరుగుతుందని, మంచి పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు భక్తితత్వం పెంపొందాలని సంస్కృతి సంప్రదాయాలకు విలువనివ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం యనమల రామకృష్ణుడు నివాసంలో



మంత్రితో జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందం పాల్గొన్నారు.

# మా ప్రభుత్వం వస్తే ఎవర్నీ వదిలిపెట్టం!

◆ అక్రమంగా తనపై కేసు పెట్టిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

◆ టీడీపీ నేతలు, అధికారులకు మాజీ మంత్రి విడదల రజిని వార్నింగ్

**చిలకలూరిపేట, మహానాడు:**

అవినీతికి ఘనాపాటిగా మారిన చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, అక్రమ కేసులతో తనను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అయితే తాను వేటికీ భయపడబోనని మాజీ మంత్రి విడదల రజిని స్పష్టం చేశారు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరి పోతున్నాయని, ఆయన ఆదేశాలతో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ తన కుటుంబంపై కేసులు నమోదు చేశారని మాజీ మంత్రి ఆక్షేపించారు. నిజానికి హైకోర్టు ఆదేశించకపోయినా, తన కుటుంబంపై అక్రమంగా కేసు నమోదు చేశారని దుయ్యబట్టారు. కేవలం తన కుటుంబాన్ని వేధించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని, ఆయన ఆదేశాలతో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న అధికారులకు కచ్చితంగా ప్రతి చర్య ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు ఆమె శనివారం మీడియాతో మాట్లాడారు.

ఐదున్నరేళ్ల కిందట 2019లో టీడీపీ సోషల్ మీడియా కార్యకర్త పెట్టిన నిరాధార, అసభ్య పోస్టులపై ఆనాడు పోలీసులు చర్యలు తీసుకున్న అంశాన్ని తిరగదోడి.. ఈరోజు టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రతీకార రాజకీయం చేస్తున్నారు.

నాడు ఎమ్మెల్యేగా ఉన్న నేనే అతడిని అరెస్టు చేయించానంటూ తప్పుడు ఆరోపణలతో ఆ వ్యక్తితో కేసులు నమోదు చేయిస్తున్నారు. పోలీసులు తమ వృత్తిలో భాగంగా తీసుకున్న చర్యలను కక్షపూరితంగా నేనే చేయించానంటూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి కట్టుకథలు అల్లుతున్నారు.



చివరకు హైకోర్టును ఆశ్రయించి, నాపై కేసు నమోదు చేసేలా కుట్ర చేశారు.

హైకోర్టు ఆదేశించకపోయినా, నాపైనా, నా కుటుంబ సభ్యులపైనా అక్రమంగా కేసులు నమోదు చేశారని ఆమె ఆరోపించారు.

ప్రత్తిపాటి అండ చూసుకుని గ్రామాల్లో వైఎస్సార్సీపీ కార్యకర్తలపై రెచ్చిపోతున్న టీడీపీ గూండాలను ఎవర్నీ వదిలిపెట్టేది లేదు. అత్యుత్సాహం ప్రదర్శించే అధికారులు కూడా భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు. మా ప్రభుత్వం వచ్చిన రోజున ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుందని గుర్తుంచుకోవాలని రజిని హెచ్చరించారు.

తనను నేరుగా ఎదుర్కోలేక, బీసీ మహిళ అని కూడా చూడకుండా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వేధింపులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్టు మాజీ మంత్రి విడదల రజని వెల్లడించారు.

# రాష్ట్రంలో తొలిసారిగా క్లినికల్ సైకాలజీ కోర్సులు

◆ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో తొలిసారిగా క్లినికల్ సైకాలజీ కోర్సుల్ని ప్రారంభించనున్నామని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్ వేదిక తెలిపారు. వైద్య రంగానికి ఎంతో ముఖ్యమైన ఈ కోర్సులు రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రవేశ పెట్టకపోవడం దురదృష్టం. మానసిక సమస్యలతో బాధ పడుతున్న వారికి వ్యాధి నిర్ధారణ చికిత్స అందించడంలో క్లినికల్ సైకాలజిస్టులు కీలక పాత్ర వహిస్తారన్నారు. దీంతోపాటు అన్ని రకాల రోగులు వ్యాధుల నుంచి పూర్తిగా కోలుకోవడం(రిహేబిలిటేషన్)లో కూడా ప్రధాన భూమిక వహిస్తారు. కానీ, రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో క్లినికల్ సైకాలజిస్టులు దాదాపూ లేని పరిస్థితి నెలకొంది. దీనికి కారణం రాష్ట్రంలోనే కాక దాదాపు అన్ని చోట్లా క్లినికల్ సైకాలజీ కోర్సులు నిర్వహించక పోవడమేనని అభిప్రాయపడ్డారు.

క్రమేపీ పెరుగుతున్న మానసిక సమస్యలు, క్లినికల్ సైకాలజిస్టుల లోటును దృష్టిలో పెట్టుకుని అతి త్వరలో రెండేళ్ల వ్యవధితో కూడిన ఎం.ఫిల్, ఏడాదిపాటు సాగే ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ క్లినికల్ సైకాలజీ కోర్సుని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ రెండు



కోర్సుల్ని వీలైనం త్వరగా ప్రారంభించేందుకు వీలుగా మార్గదర్శకాల్ని తయారు చేయాలని అధికారుల్ని ఆదేశించినట్టు తెలిపారు. క్లినికల్ సైకాలజీ విద్యను నియంత్రించే రిహేబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో సంప్రదింపులు చేసి ఎంతో ఉపయోగకరమైన ఈ కోర్సుల్ని రాష్ట్రంలో త్వరలో ప్రారంభిస్తామని తెలియజేయడానికి సంతోషిస్తున్నానని పేర్కొన్నారు.

# 2 నెలల్లో యూనిట్లు గ్రౌండింగ్ అవ్వాలి

◆ బీసీ శాఖ మంత్రి సవిత ఆదేశం

**తిరుపతి, మహానాడు:**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో రెండు నెలల్లో ముగియనుందని, ఈ దృష్ట్యా బీసీ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో రుణాలు పొందిన లబ్ధిదారుల యూనిట్లు గౌండింగ్ అవ్వాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. తిరుపతిలో పద్మావతి గెస్ట్ హౌస్ లో శనివారం జిల్లా బీసీ కార్పొరేషన్, చేనేత, జౌళిశాఖాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీలను ఆర్థికంగా పైచేయి సాధించడానికి సీఎం చంద్రబాబు నాయుడు బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

ఇందుకోసం పాడి, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు, మహిళలకు కుట్టుమిషన్లతో పాటు ఈవెంట్ మేనేజ్ మెంట్ నిర్వహణపై ఆర్థిక సాయమందించనున్నట్టు తెలిపారు. జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు కూడా ఆర్థిక సాయమందిస్తున్నామన్నారు. అన్నికుల వృత్తులవారికి ఆర్థిక భరోసా కలిగించేలా యూనిట్లఏర్పాటుకు సబ్సిడీతో కూడిన రుణాలు అందజేస్తున్నామన్నారు.

బీసీ స్వయంఉపాధి యూనిట్ల దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 12వ తేదీ వరకూ పొడిగించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. రాబోయే రెండు నెలల కాలంలో జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు అన్ని యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకే ప్రాధాన్యమివ్వాలన్నారు. యూనిట్ల ఏర్పాటు ఇబ్బందులు రాకుండా జిల్లా స్థాయి బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో యూనిట్ల నిర్వహణపై మంత్రి ఆరా తీశారు.



## చేనేతకు పెద్దపీట

జిల్లాలో చేనేత వస్త్రాల విక్రయాలకు తీసుకుంటున్న చర్యలపై చేనేత, జౌళి శాఖాధికారులను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. సీఎం చేనేత పరిశ్రమకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వీవర్ శాలలు, టెక్స్ టైల్స్ పార్కులతో చేనేత క్లస్టర్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్నలకు 365 రోజులూ పనికల్పించడమే సీఎం, మంత్రి నారా లోకేశ్ ధ్యేయమన్నారు. దీనిలో భాగంగానే చేనేత రంగానికి ఆర్థిక పరిపుష్టి కలిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు.

నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. పలు రాయితీలు నేతన్నలకు అందిస్తున్నామన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, చేనేత జౌళి శాఖ ఏడీ పి.వరప్రసాద్, ఆప్కో జిల్లా మార్కెటింగ్ అధికారి కోటేశ్వరరావు, ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఏడీ వెంకట్రావు, లేపాక్షి మేనేజర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శుల సమావేశానికి పటిష్ఠ ఏర్పాట్లు

◆ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

**అమరావతి, మహానాడు:**

రాష్ట్ర సచివాలయంలో ఈ నెల 11వ తేదీ మంగళవారం జరుగునున్న కార్యదర్శుల సమావేశానికి పటిష్ఠమైన ఏర్పాట్లను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(పొలిటికల్) ముఖేష్ కుమార్ మీనా అధి



కారులను ఆదేశించారు. ఈ సమావేశ నిర్వహణకు సచివాలయంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రితో పాటు అన్ని శాఖలకు చెందిన మంత్రులు ఈ సమావేశానికి హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎటువంటి లోపాలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన సూచించారు.

ముఖ్యంగా ప్రొటోకాల్ ప్రకారం అందరికీ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ఆయా శాఖల మంత్రులకు అందుబాటులో సంబంధిత కార్యదర్శులు ఉండే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖలకు చెందిన కార్యదర్శులు వారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలతో పాటు భవిష్యత్ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా ఈ సమావేశంలో వివరించే అవకాశం ఉన్నందున సమావేశ మందిరంలోని అన్ని టీవీలు, మైక్ లు చక్కగా పనిచేసేలా చూడాలన్నారు. సమావేశ మందిరంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

సమావేశానికి హాజరయ్యే ప్రముఖులు అందరికీ స్వాగతం పలికేలా ఫ్లెక్స్ బ్యానర్లు, సమావేశం వివరాలను తెలిపే బ్యాక్ డ్రాప్ లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా సమావేశం జరిగే మందిరాన్ని రకారకాల పూలకుండీలతో అందంగా అలంకరించాలన్నారు. సమావేశా నికి సహాజరయ్యే ప్రముఖులు అందరికీ ఎక్కడ ఏ విధంగా భోజనాల ఏర్పాట్లు చేయాలి, సమావేశం జరిగే సమయంలో కాఫీ, టీ, స్నాక్స్ ను ఏ విధంగా పంపిణీ చేయాలనే అంశాలపై అధికారులకు ఆయన స్పష్టమైన సూచనలు చేశారు. సాధారణ పరిపాలనా శాఖ ప్రొటోకాల్ డైరెక్టర్ టి.మోహన్‌తో పాటు ఐ.టి., ఐ అండ్ పీఆర్ శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గొందిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సమస్యలు పరిష్కరించండి

◆ ఎమ్మెల్యే పరిటాల సునీతకు పారిశ్రామిక వేత్తల విజ్ఞప్తి

**రాప్తాడు, మహానాడు:**

మండలంలోని గొందిరెడ్డిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఏపీఐఐసీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు చిరు పారిశ్రామికవేత్తలు విజ్ఞప్తి చేశారు. ఎలైట్ బయోటెక్నాలజీస్ వారి అరటి మొక్కల ల్యాబ్‌ను ఎమ్మెల్యే సునీత శనివారం సందర్శించారు. అరటి మొక్కలను తయారుచేసే విధానాన్ని, అది రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఇజ్రాయిల్ నుంచి దిగుమతి చేసుకున్న వాటితో ఇక్కడ



అరటి మొక్కలు తయారు చేస్తున్నట్టు ఎలైట్ ఛైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. మొత్తం ఎనిమిది రకాల అరటి మొక్కలను ఇక్కడ తయారు చేసి 10నెలల పాటు పెంచుతామని, ఆ తర్వాత నర్సరీలో మూడు నెలల పాటు పెంచి, ఒక సంవత్సరానికి సుమారు 30 లక్షల వరకు అరటి మొక్కలను రైతులకు అందిస్తామని తెలిపారు.

అరటి మొక్కలు తయారీ విధానాన్ని ఆమె ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న పారిశ్రామిక వేత్తలతో ఆమె సమావేశమయ్యారు. ప్రస్తుతం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మొత్తం 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉండగా.. ఇందులో 26.6 ఎకరాలు వినియోగంలో ఉందన్నారు. 319 ప్లాట్లు వేశారని 239 ప్లాట్లు వినియోగిస్తున్నట్టు తెలిపారు. 18 యూనిట్లు ఇప్పటికే నడుస్తున్నాయని.. మరికొన్ని యూనిట్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అయితే ఇక్కడ 30 మంది పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నడిపేందుకు రకరకాల సమస్యలు ఉన్నట్టు చెప్పారు. ఇందులో ప్రధానంగా నీరు, విద్యుత్ సమస్యలు ఉన్నట్టు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు.

ప్రస్తుతం పరిశ్రమలకు అవసరమైన నీరును బోర్ల ద్వారా తీసుకుంటున్నామన్నారు. అయితే, భూగర్భజలాలు తగ్గిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. గొందిరెడ్డిపల్లి చెరువుకు పూర్తి స్థాయిలో నీరు వస్తే.. భూగర్భజలాలు పెరగడంతో పాటు.. పైప్ లైన్ వేసుకోవచ్చన్నారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే విద్యుత్ ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. తరచూ పవర్ కట్, లో ఓల్టేజి సమస్య వస్తోందన్నారు. దీని వలన పరిశ్రమలు పూర్తి స్థాయిలో నడవటం లేదన్నారు. అందుకే ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడితే మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు.

ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) ఆమోదం గత సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉందని.. పంచాయతీ రాజ్ విభాగంలో ఈ ఫైల్ ఉందని తెలిపారు. దీనిని త్వరగా పూర్తి చేస్తే.. మాకు సొంతంగా హక్కులు వస్తాయన్నారు. గతంలో టైటిల్ డీడ్‌ల డిపాజిట్‌పై చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ వెయ్యి రూపాయలు మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కానీ, జీఓ లేనప్పటికీ.. రిజిస్ట్రేషన్ శాఖ అధికంగా ఫీజు వసూళ్లు చేస్తోందన్నారు. దీనిపై స్పష్టమైన ఆదేశాలు వచ్చేలా చూడాలని కోరారు. మరోవైపు రామినేపల్లి గ్రామం నుంచి ఇండిస్ట్రియల్ ఎస్టేట్ వరకు 80 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు చాలా చిన్నదిగా ఉండటం వలన రవాణాకు ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. వీటిన్నింటిపై ఎమ్మెల్యే సునీత సాను కూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కొత్తగా మరో ఇండస్ట్రియల్ పార్కు వచ్చేలా చూస్తా మన్నారు. అయితే, ఇక్కడ ఏర్పాటు చేస్తున్న యూనిట్స్‌లో స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.





# మార్కాపురంలో "ప్రజా దర్బార్"

◆ అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కందుల

**మార్కాపురం, మహానాడు:** పట్టణంలోని జవహర్ నగర్‌లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ప్రజా దర్బార్ జరిగింది. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అర్జీలు స్వీకరించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి స్ఫూర్తి పొంది ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. ప్రజలు చిన్న సమస్యలకే మంగళగిరికి వెళ్లకుండా ఇక్కడికిక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు. ప్రతి శనివారం ఇదే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ప్రజలు ఏ సమస్యలు ఉన్న కూడా ఆ సమస్యలను మా దృష్టికి అధికారులు దృష్టికి తీసుకురావాలని అన్నారు. కాగా, మొత్తం 140 అర్జీలు వచ్చాయి. వాటిలో 49 అర్జీలు మార్కాపురం పట్టణం, 41 అర్జీలు మార్కాపురం మండలం నుండి, 31 అర్జీలు కొనకనమిట్ల మండలం నుండి, 19 అర్జీలు పొదిలి మండలం నుంచి వచ్చాయి. ఈ కార్యక్రమం వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సమాధిపై మరో రాయిని పేర్చిన ఢిల్లీ ప్రజలు!

◆ వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

**న్యూఢిల్లీ, మహానాడు:**

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం, ప్రధాని నరేంద్రమోదీ పట్ల ప్రజలకు ఉన్న అంచలంచెల విశ్వాసానికి నిదర్శనం. ఎన్నికల్లో ప్రచారం చేసి ఈ విజయంలో ముఖ్య పాత్ర పోషించిన ఏపీ సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు. కేజ్రీవాల్‌తో సహా ఆప్ పార్టీ ముఖ్య నాయకుల్ని ఓడించి ప్రజాధనాన్ని దోచుకునే వారిని క్షమించబోమని



ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారన్నారు. ఈ మేరకు మంత్రి శనివారం మీడియాతో మాట్లాడారు.

అభివృద్ధి, సంక్షేమానికి అందలం ఎక్కించి, అవినీతి, అబద్ధాలకు ఢిల్లీ ప్రజలు గుణపాఠం నేర్పారు. కాంగ్రెస్ సమాధిపై మరో రాయిని పేర్చారు. బీజేపీకి పట్టం కట్టి దేశ రాజ ధానిని ఒక వికసిత్ ఢిల్లీగా తీర్చి దిద్దడానికి బాటలు వేసుకున్నారు. ఢిల్లీ ప్రజలకు, కార్యకర్తలకు, ముఖ్యంగా ఈ సారి బీజేపీని ఆదరించిన దక్షిణ రాష్ట్రాల ప్రజలకు ధన్యవాదాలని మంత్రి పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ ఆదివారం 09, ఫిబ్రవరి 2025


## అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ విజేతకు మంత్రి సుభాష్ ప్రశంసలు



**రామచంద్రపురం:** అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో మూడు పతకాలు సాధించిన నిహారికను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో రామచంద్రపురం పట్టణానికి చెందిన కారుమూరి నిహారిక అత్యంత ప్రతిభ చూపించి ప్రథమ స్థానంలో రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించి భారతీయ పతాకాన్ని రెపరెపలాడించింది. కొన్ని రోజుల క్రితం జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు సన్నద్ధమవుతున్న నిహారిక ఆర్థిక పరిస్థితి తెలుసుకొని కిక్ బాక్సింగ్ శిక్షణకు అవసరమయ్యే కోచింగ్ కిట్టు కోసం మంత్రి సుభాష్ రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించి, ఆశీర్వదించి, ప్రోత్సహించిన సంగతి తెలిసిందే.

మంత్రి సుభాష్ మంచి మనసుతో ఇచ్చిన ఆర్థిక సహాయం, ఆశీస్సులతో పాటు, క్రీడాకారిణి నిహారిక పట్టుదల, క్రీడా స్ఫూర్తి మూడు పతకాలు సాధనకు దోహదపడ్డాయి. గెలిచిన పతకాలతో నిహారిక శనివారం మంత్రి నివాసం వద్దకు వచ్చి ఆశీస్సులు తీసుకుని, తన ఆనందాన్ని పంచుకుంది.

# సాంస్కృతిక, కళారంగానికి కూటమి పెద్దపీట

◆ మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం, మహానాడు:**
సాంస్కృతిక, కళారంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, త్వరలోనే సాంస్కృతిక, కళా రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చి వెలుగొందేలా చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్రవరంలో భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలను శనివారం మంత్రి సందర్శించారు. విద్యార్థులతో సంభాషించి వారికి కళలపై ఉన్న ఆసక్తిని తెలుసుకున్నారు. కళలపై మక్కువతో పాఠశాలలో కళా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను, ప్రాచీన కళలపై తర్ఫీదునిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న అధ్యాపకులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సాంస్కృతిక రాజధానిలో అనాదిగా విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల విశిష్టమైన సేవలందించిందని మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. వేలాది మంది విద్యార్థులకు కళల పట్ల మక్కువ కలిగించిన పాఠశాల ఇది అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నిగూఢంగా దాగి ఉన్న కళలను వెలికి తీసే బాధ్యతను ఇక్కడి ఉపాధ్యాయులు తీసుకోవడం ఆనందించదగ్గ విషయమన్నారు. వాయిద్యాలను అభ్యసించాలన్నా, నృత్యాలను ప్రదర్శించాలన్నా, పరికరాలు కొనాలన్నా ఖర్చుతో కూడుకున్న పని.. కానీ ప్రభుత్వం తరపున నడిచే పాఠశాలలో తక్కువ మొత్తానికే ఇక్కడ కళావిద్యా అభ్యసించేందుకు అవకాశముందన్నారు. మరింత సంఖ్యలో



విద్యార్థులను ఈ కళాశాలలో చేర్పించి మన ప్రాచీన కళలకు ప్రాణం పోయాల్సిన అవసరం ఉందని మంత్రి దుర్గేష్ అభిప్రాయ పడ్డారు. రాబోయే రోజుల్లో ఆ దిశగా తాము కృషి చేసేందుకు ఒక కార్యక్రమం తలపెడతామన్నారు. ఈ విషయమై కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వం కలిసి చర్చిస్తామన్నారు. ఈ విద్యా నిలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరముందని మంత్రి పేర్కొన్నారు. అధ్యాపక బృందానికి అవసరమైన ఆర్థిక పరమైన సహకారం సంపూర్ణంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

స్థానికంగా ఉన్న ఇబ్బందులను ప్రిన్సిపల్ నాగలక్ష్మీ తన దృష్టికి తెచ్చారని, ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు పాటు పడతానన్నారు. గడిచిన ఐదేళ్లలో నిర్వీర్యమైన ప్రాచీన కళలను రక్షించేందుకు, కళలను పెంచి పోషించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. భాషా సాంస్కృతిక శాఖకు పునరుజ్జీవం తెచ్చేందుకు తనతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణలు తీవ్రంగా కృషి చేస్తున్నట్టు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. కళా రంగం గొప్పదనాన్ని ఆవిష్కరిద్దామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మీ, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పెదకూరపాడులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై మండల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శనివారం సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నియోజకవర్గ పరిశీలకుడు కెకే చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం రూరల్ మండలం, కామనగరువులోని అమలాపురం డిగ్రీ కాలేజ్‌లో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, ఉద్యోగులను కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరం విజయానికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి, అత్యధిక మెజారిటీతో విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు మల్లుల పొల్లయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఏపీటీఎఫ్ టీచర్స్ యూనియన్ జిల్లా, నియోజకవర్గం స్థాయి నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికల గురించి ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యుడు ముప్పిడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రంపచోడవరం మండలం, పెద గెద్దాడలో ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ ప్రచారం చేశారు. ఎన్డీయే కూటమి పార్టీల శ్రేణులతో గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి వెళ్లి కూటమి ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత మోహన్, సలాది, అడబాల బాపిరాజు, బాపిరాజు, సిద్దా వెంకన్నముర్ల అన్నారం, తదితరులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి సందర్భంగా విశేష పూజలు

◆ శ్రీవారిని మొక్కిన జీవీ

**వినుకొండ, మహానాడు:**
భీష్మ ఏకాదశి సందర్భంగా వినుకొండ శ్రీనివాస నగర్‌లోని అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విశేష పూజలు నిర్వహిం చారు. ఉదయం నుంచి భక్తులు, ప్రముఖుల రాకతో ఆలయం



మొత్తం సందడిగా మారింది. ఈ సందర్భంగానే లక్ష తులసి పూజలు, విష్ణు సహస్రనామ పారాయణం కన్నులపండువగా నిర్వహించారు. వేంకటేశ్వర స్వామికి తులసి దళాలతో జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు విశేష పూజలు చేశారు. వారికి అర్చకులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభి భక్తులకు పంపిణీ చేశారు. తర్వాత మాట్లాడిన చీఫ్ విప్ జీవీ భీష్మ ఏకాదశి పర్వదినాన స్వామివారిని దర్శించుకుంటే సర్వ శుభాలు జరుగుతాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని చెప్పారు. లక్ష తులసీ దళ పూజ చాలా చక్కగా నిర్వహించారన్నారు. ఆ వెంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ఇవ్వాలని.. ఆంధ్ర ప్రదేశ్, భారతదేశం ఉన్నత స్థాయికి ఎదగాలనే దేవుడి కోరుకున్నట్టు తెలిపారు.

## కుంభమేళాను అవహేళన చేసిన పార్టీ ఆప్!

◆ బీజేపీ ఏపీ ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి

**నాంపల్లి, మహానాడు:**
ఢిల్లీ ప్రజలు దాదాపు 27 ఏళ్ళ తర్వాత గొప్ప విజయాన్ని అందించారు. ఢిల్లీ బీజేపీకి డబుల్ ఇంజిన్ సర్కార్ కోసం అవకాశాన్ని ఇచ్చిన ఢిల్లీ ప్రజలకు ఏపీ బీజేపీ తరపున ధన్య



వాదాలు. ఈ పరంపరతో త్వరలో బీహార్‌లో కూడా గెలుస్తామని ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఇక్కడి పార్టీ సెంట్రల్ ఆఫీసులో మాట్లాడారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... బీజేపీతో పాటు టీడీపీ, జనసేన నేతలు ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో నేరుగా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మద్దతు ఇచ్చిన పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు.

దేశచరిత్రలో అవినీతి మరకలు అంటిపెట్టుకున్న వ్యక్తి కేజ్రీవాల్. లిక్కర్ స్కామ్‌లో జైలుకు వెళ్లినా, తనకు ప్రజల కన్నా సీఎం పదవే ముఖ్యమని భావించి ఆ పదవిని అంటి పెట్టుకుని ఉన్నారు. లిక్కర్ స్కామ్‌తో తెలుగు రాష్ట్రాలకు లింకులు ఉన్నాయి. దీనివల్ల ఢిల్లీ ఎన్నికల్లో ప్రభావం ఏర్పడింది.

లిక్కర్ స్కామ్‌లో జైలుకు వెళ్లి వచ్చిన కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌ను ప్రజలు తిరస్కరించారు. కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవకపోవడం వల్ల, లీడర్ ఆఫ్ అపోజిషన్ స్థానాన్ని కోల్పోయింది.

ఓటమికి నైతిక బాధ్యత వహించి రాహుల్ గాంధీ తన పదవికి రాజీనామా చేయాలి. దేశంలోనే అహంకారపూరితమైన, అవినీతిమయమైన పార్టీ ఆప్ పార్టీ. కుంభమేళాపై అవహేళన చేస్తూ మాట్లాడిన పార్టీ ఆప్. దేశ రాజకీయాల్లో ఆప్ మునిగిపోయే నావా. ఈ సందర్భంగా ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఢిల్లీ బాద్షా బీజేపీ!

◆'ఇరవై సూత్రాల' ఛైర్మన్ లంకా దినకర్

**విజయవాడ, మహానాడు:**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించినందుకు జాతీయ, ఢిల్లీ బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు. 28 ఏళ్ళ అనంతరం ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ కు 70 శాతం సీట్ల ఆధిక్యంతో పట్టం కట్టారు. అవినీతి మయమైన కేజ్రీవాల్ ను ఢిల్లీలో ఆమ్ ఆద్మీ తిరస్కరించింది, ఢిల్లీ ప్రజల ఆకాంక్షను బీజేపీ నెరవేరుస్తుందని 'ఇరవై సూత్రాల' ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోదీ సంకల్పమైన వికసిత్ భారత్‌కు ఢిల్లీ భాగస్వామ్యం కోసం ప్రజలు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పక్షాలైన " ఇండీ ఎలైన్స్ " కుట్రలు, కుయుక్తులకు కాలం చెల్లిందన్న సంగతి 2024



జాతీయ ఎన్నికల అనంతరం ఢిల్లీ, నిన్న మహారాష్ట్ర , మొన్న హర్యానా ఎన్నికలలో బీజేపీని ప్రజలు ఆశీర్వదించడంతో తేట తెల్లం అయిందన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసినందుకు దినకర్ ధన్యవాదాలు తెలిపారు.



# ఢిల్లీ గడ్డ బీజేపీ అడ్డా!

◆ బాణసంచా కాల్చి, మిఠాయి పంచిన పార్టీ శ్రేణులు

◆ సెంట్రల్ ఆఫీసులో అంబరాన్ని అంటిన సంబరాలు

**విజయవాడ, మహానాడు:** ఢిల్లీలో బీజేపీ గెలుపుతో ఇక్కడి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. కౌంటింగ్ లో బీజేపీ తొలి నుంచి మెజారిటీ సాధిస్తూ ఉండడంతో శనివారం బీజేపీ నేతలు రాష్ట్ర కార్యాలయానికి చేరుకుని బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేసి గెలుపు ఆస్వాదించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బాణసంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆప్ ముసుగులో ఉన్న వామపక్ష భావజాలంపై గెలుపుగా బీజేపీ స్పష్టం చేసింది. కాంగ్రెస్ కు గుండు సున్నా మిగిలిందని బీజేపీ పేర్కొంది. ఢిల్లీ గడ్డ బీజేపీ అడ్డా అంటూ ఆ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. అవినీతిలో కూరుకుపోయిన ఆప్ కు ఢిల్లీ ప్రజలు తగిన శాస్తి చేశారని పేర్కొంది.

ఢిల్లీ ప్రజలు మనసును నరేంద్ర మోడీ దోచారని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రాశివన్నారాయణ, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం తదితరులు మీడియాతో మాట్లాడారు.



గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుండి సమస్యలను, వినతులను స్వీకరించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి బాధితులు తీసుకువెళ్ళారు.



## 26 ఏళ్ల తర్వాత.. ఢిల్లీ చరిత్ర తిరగరాసిన మోడీ!

**న్యూఢిల్లీ, మహానాడు:** ఢిల్లీ ఎన్నికల ఫలితాల మధ్య బీజేపీ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్‌లో బీజేపీ ఢిల్లీకి వస్తుంది అనే కొత్త పోస్టర్‌ను షేర్ చేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీ బీజేపీ ఘన విజయం సాధించింది. 12 ఏళ్ల ఆమ్‌ఆద్మీ పార్టీ పాలనకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారు. 70 అసెంబ్లీ స్థానాలకు 48 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ, 22 స్థానాల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ విజయం సాధించింది. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం గట్టిగానే పనిచేసింది. ఎన్నడూ లేనివిధంగా బీజేపీకి దళిత, ఓబీసీ ఓటర్ల మద్దతు లభించింది. మరోవైపు ఆమ్‌ఆద్మీ, కాంగ్రెస్ పార్టీ లు విడివిడిగా పోటీ చేయడం వల్ల బీజేపీ లాభ పడిందని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## రుణం కోసం ఊరి తాకట్టు!

◆నిందితులకు రిమాండ్ విధించిన కోర్టు

**సిద్దెనపాలెం, మహానాడు:** గ్రామాన్నే తన పేరుతో ఆన్లైన్ చేయించుకొని బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం పొందిన ఇద్దరిపై కేసు నమోదైంది. పుల్లలచెరువు మండలం, సిద్దెనపాలెం గ్రామ



నంబర్ 296లో ఎనిమిది ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లతో ఆన్లైన్ చేసుకొని గడ్డం సుబ్బయ్య, రామకోటయ్య రుణం తీసుకున్నారు. గ్రామస్తుల ఫిర్యాదుతో కేసు నమోదు కాగా, నిందితులకు కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్టు ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు.



చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రజల వద్ద నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, ఫిబ్రవరి 2025 ||




## శ్రీ లక్ష్మీజనార్దన స్వామి ఆలయం అభివృద్ధి చేస్తా...

**- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**రాజమహేంద్రవరం, మహానాడు:** రాష్ట్రంలోనే అత్యంత ప్రాశస్త్యం కలిగిన శ్రీ లక్ష్మీ జనార్దన స్వామి దేవస్థానాన్ని రాబోయే పుష్కరాల నాటికి మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో కొలువైన శ్రీ లక్ష్మీ జనార్దన స్వామి ఆలయంలో శనివారం జరిగిన కల్యాణ మహోత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తలపాగా కట్టుకొని పండ్లు, పట్టువస్త్రాలను పళ్లెంలో పెట్టుకొని మోస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, స్వామివారికి సమర్పించారు.

మేళతాళాలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన శ్రీ లక్ష్మీ జనార్దన స్వామి రథోత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు. కూటమి ప్రభుత్వం తరపున తాను స్వామి వారిని దర్శించుకున్నానన్నారు.

గడిచిన ఐదేళ్ల కాలంలో పడిన ఇబ్బందులు అధిగమించి మళ్లీ సర్వేజనా సుఖినోభవంతుగా రాష్ట్రం సుభిక్షంగా ముందుకు వెళ్లాలంటే స్వామి ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని కోరుకున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లతో చర్చించి ఈ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.





## కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్ల పరిశీలన

- **స్వామి వారిని దర్శించుకున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు**

**నరసరావుపేట, మహానాడు:** ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు కృష్ణ దేవరాయలు, నరసరావుపేట శ్యాసన సభ్యుడు చదలవాడ అరవింద బాబు, చిలకలూరిపేట శ్యాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, కూటమి నేతలు శనివారం సందర్శించారు. కోటప్పకొండపై ఉన్న త్రికో టేశ్వర స్వామిని దర్శించుకున్నారు.అనంతరం కొండపై జరిగే పనులను పరిశీలించారు. కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పలు సూచనలు చేశారు. కోటప్పకొండ తిరునాళ్లను ఘనంగా నిర్వహించడంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.



కాకినాడ జిల్లా జగ్గంపేట శాసనసభ్యులు కార్యాలయంలో శనివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గ్రీవెన్స్ సెల్లో జగ్గంపేట నియోజకవర్గంలోని ప్రజల నుంచి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నారు.



# రేవంత్‌కు రివర్స్ రిజల్ట్స్!

- ఐరన్‌లెగ్ అంటూ బీఆర్ఎస్ మైండ్‌గేమ్ షురూ
- రేవంత్ వెళ్లిన మహారాష్ట్ర, హర్యానా, చత్తీస్‌గఢ్, ఢిల్లీలో పార్టీ ఓడిందన్న సెంటిమెంట్ చర్చ
- భట్టి ప్రచారం చేసిన జార?ండ్‌లో కాంగ్రెస్ గెలిచిందన్న ప్రచారం షురూ
- భట్టిది గోల్డెన్ లెగ్ అంటూ కొత్త తరహా పబ్లిసిటీ
- కాంగ్రెస్ పతనాన్ని మహారాష్ట్రలో ప్రారంభించి ఢిల్లీలో ముగించారంటూ కేటీ ఆర్‌సెటైర్
- రేవంత్ పాదమహత్యంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్న బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

( మార్తి సుబ్రహ్మణ్యం)

**"కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలుచేసి తీరుతుంది. తెలంగాణలో మేం ఇచ్చిన ఆరు హామీలను అమలుచేస్తున్నాం. మీ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించండి. హామీలు అమలుచేసే బాధ్యత నేను తీసుకుంటా. ఇది గాడ్సే పరివార్‌కు-గాంధీపరివార్‌కు జరుగుతున్న యుద్ధం. ఇది అదానీ,అంబానీల ప్రభుత్వం. బీజేపీ పతనం ఇక్కడి నుంచే మొదలవ్వాలి"**

– ఇదీ మహారాష్ట్ర, ఢిల్లీ, చత్తీస్‌గఢ్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగం ఇది. ముఖ్యంగా ఆయన మహారాష్ట్ర ఎన్నికల్లో కాళ్లకు బలపాలు కట్టుకుని ప్రచారం చేశారు. తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో ప్రెస్‌మీట్ నిర్వహించి.. ఇది గాడ్సే పరివార్–గాంధీ పరివార్‌కు జరుగుతున్న యుద్ధంగా అభివర్ణించారు. కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపిస్తే హామీలు నెరవేరస్తుందన్నారు. ఆ బాధ్యత తానే తీసుకుంటానని గట్టిగా చెప్పారు.

కానీ.. దురదృష్టం కొద్దీ రేవంత్ ప్రచారం చేసిన ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ బతికిబట్టకట్టలేదు. అన్ని రాష్ట్రాల్లోనూ ఓడిపోయింది. చివరాఖరకు మహారాష్ట్ర, ఢిల్లీలోని తెలుగువారు కూడా రేవంత్ మాటలు నమ్మలేదు. వారంతా బీజీపీకే జైకొట్టడం మరో విషాదం. కానీ వివిధ రాష్ట్రాల్లో ప్రచారానికి వెళుతున్న రేవంత్‌రెడ్డి ప్రసంగానికి చప్పట్లు వినిపిస్తున్నా, తెలంగాణ అనుకూల మీడియాలో కావలసినంత ప్రచారం లభిస్తున్నా.. అక్కడ కాంగ్రెస్‌కు ఓట్లు మాత్రం రాలడం లేదు. మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందు ప్రకటనలు ఇచ్చినా, ఖజానాకు కాసుల నష్టమే తప్ప, రాజకీయంగా కాంగ్రెస్‌కు వచ్చిందేమీ లేదన్నది సీనియర్ల వ్యాఖ్య.

అయితే వ్రతం చెడ్డా ఫలితం దక్కినట్లు.. దీనివల్ల రేవంత్ జాతీయ నేతగా ఎదిగేందుకు, ఆయా ఎన్నికలు కేంద్రంగా మారుతున్నారు. కానీ ఫలితాల్లో మాత్రం ఆయన ప్రచారం వల్ల.. పార్టీకి పెద్దగా దక్కుతున్న ఫలితాలు గానీ, ఉపయోగం గానీ లేదన్న వ్యాఖ్యలు సొంత పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి.

పైగా వెళ్లిన ప్రతి రాష్ట్రంలోనూ కాంగ్రెస్ హామీలను నెరవేర్చే బాధ్యతను తాను తీసుకుంటాననే పెద్ద పెద్ద మాటలు, అక్కడి సీనియర్ల ఆగ్రహానికి గురయ్యాయంటున్నారు. రేవంత్ ఆ మాట చెప్పిన వెంటనే, బీజేపీ–బీఆర్ఎస్ సోషల్‌మీడియా దళాలు రంగంలోకి దిగి.. తెలంగాణలో ఇప్పటివరకూ అ ఆమలుకాని కాంగ్రెస్ హామీల గురించి ఆయా భాషల్లో ప్రచారం చేసి, ఎదురుదాడి చేయడం కూడా ఇబ్బందికరంగా మారింద ని కాంగ్రెస్ సీనియర్లు విశ్లేషిస్తున్నారు.

' మా రాష్ట్రంలోనే ఇచ్చిన హామీలు అమలుచేయలేని సిపాయి, మీ రాష్ట్రానికి వచ్చి హామీలు అమలుచేయించే బాధ్యత తీసుకుంటానంటే మీరు నమ్ముతారా? కాంగ్రెస్‌కు ఓటేస్తే మా లెక్క మీరు కూడా నిలువునా మునిగిపోతార'ంటూ.. ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో బీజేపీ–బీఆర్ఎస్ చేసిన సోషల్‌మీడియా ప్రచారం కూడా రేవంత్‌రెడ్డి ఇమేజీని డామేజీ చేసినట్టయింది.

అయితే ఎలాంటి హంగూ ఆర్భాటం, ప్రచారం లేకుండా జార?ండ్ ఎన్నికల ఇన్చార్జిగా వెళ్లిన ఉప ముఖ్యమంత్రి భట్టి, మహారాష్ట్రకు స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్లిన రేవంత్‌రెడ్డి ఇద్దరూ విభిన్న ఫలితాలు సాధించడం, ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒకేసారి జరిగిన మహారాష్ట్ర–జార్ఖండ్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మహారాష్ట్రకు స్టార్ క్యాంపెయినర్‌గా, జార?ండ్‌కు స్టార్ క్యాంపెయినర్‌తోపాటు, ఎన్నికల ఇన్చార్జిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెళ్లి ప్రచారం చేశారు.



అయితే విచిత్రంగా భట్టి ప్రచార ం చేసిన జార?ండ్‌లో కాంగ్రెస్ విజయం సాధించగా, సీఎం ప్రచారం చేసిన మహారాష్ట్రలో మాత్రం.. కాంగ్రెస్ ఓడిపోవడం, ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. దీనితో భట్టిది 'గోల్డెన్‌లెగ్' అని.. రేవంత్‌ది ఐరన్‌లెగ్ అన్న సెంటిమెంట్ ఢిల్లీ ఫలితాల ముగింపు నుంచి మొదలయింది. రేవంత్‌ది ఐరన్‌లెగ్ అంటూ బీఆర్ఎస్ నేతలు, ఫలితాల మధ్య నుంచే ప్రచారం ప్రారంభించారు. ఎక్కడికయినా అనుభవం–వయసు అక్కరకొస్తుందని, వేదికలపై బాగా మాట్లాడినంత మాత్రాన ఓట్లు రావన్న విషయం దీనితో స్పష్టమవుతోందని కాంగ్రెస్ సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు.


"నిజానికి డిప్యూటీ సీఎం భట్టి జార్ఖండ్ ఎన్నికల ప్రచారానికి పెద్దగా పబ్లిసిటీ రాలేదు. అయినా ఆయన తన అనుభవంతో తనకు అప్పగించిన జార?ండ్‌లో కాంగ్రెస్‌ను గెలిపించారు. కానీ రేవంత్‌రెడ్డి మహారాష్ట్ర, హర్యానా, చత్తీస్‌గడ్, ఇప్పుడు ఢిల్లీ ఎన్ని ల ప్రచారానికి తెగ పబ్లిసిటీ ఇచ్చారు. తెలుగు మీడియా కూడా రేవంత్ సభలకు ప్రాధాన్యం ఇచ్చింది. కానీ ఆయన ప్రచారం చేసిన ఏ రాష్ట్రంలోనూ గెలవలేదు" అన్నది ఆ చర్చల సారాంశం.

చివరికి ఢిల్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ బొమ్మ తిరగబడటంతో.. రేవంత్ ఎక్కడికి వెళ్లినా ఓడిపోతున్నారన్న ప్రచారం మొదలవడం, అటు ఆయనకు సైతం రాజకీయంగా ఇబ్బందికరంగానే మారిందని పార్టీ వర్గాలు చెబుతున్నారు. ఈ సెంటిమెంట్‌ను బీఆర్ఎస్ తనకు అనుకూలంగా వినియోగించుకుని.. రేవంత్‌ను ఐరెన్‌లెగ్ అంటూ మైండ్‌గేమ్‌కు తెరలేపడం ఆసక్తికరంగా మారింది.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అయితే నేరుగానే రేవంత్‌ది ఐరన్‌లెగ్ అంటూ సెంటిమెంట్ రాజకీయానికి తెరలేపారు. 'రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో ప్రారంభించి ఢిల్లీతో కాంగ్రెస్ పతనాన్ని ముగించారు. మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, హర్యానా, ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రేవంత్ ఐరన్‌లెగ్ కాంగ్రెస్‌ను మరికొంతకాలం అక్కడ కోలుకోలేకుండా చేసిందని' ఎద్దేవా చేశారు.

" రేవంత్ రివర్స్‌రెడ్డిది ఐరెన్‌లెగ్ అన్న నిజాన్ని కాంగ్రెస్ నాయకత్వం ఇప్పటికయినా గ్రహించాలి. సీఎం ఎక్కడికి వెళ్లినా ఓటమి తప్పడం లేదు. ఆయన ప్రచారం చేసిన మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఢిల్లీ ఎన్నికల్లో ఆ పార్టీని ఓటమి తప్పలేదు. కాబట్టి ఆ పాద ప్రభావం పుణ్యాన తెలంగాణ కూడా తిరోగమనంలో పయనిస్తోంది. వేల సంఖ్యలో రైతులు చనిపోతున్నారు. చరిత్రలో తొలిసారి గురుకుల విద్యార్థులు వందల సంఖ్యలో ఆసుపత్రుల పాలవుతున్నారు.

ఇదంతా రేవంత్ ఐరెన్‌లెగ్ మహత్యమే. కాబట్టి కాంగ్రెస్ నాయకత్వం తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆయనను మార్చకపోతే పార్టీతోపాటు, మా ప్రజలు కూడా మునిగిపోవడం ఖాయం" అని బీఆర్ఎస్ సీనియర్ నేత, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ ఇన్చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్ వ్యాఖ్యానించారు.



## అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయండి

- పేదలను విద్యకు దూరం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు
- విద్యార్థుల చదువుకు బకాయిలు విడుదల చేయడానికి మాత్రం డబ్బులు లేవా?
- ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి తక్షణమే నిధులు విడుదల చేయాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం

**హైదరాబాద్:** అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు విదేశీ విద్యను దూరం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఎమ్మెల్సీ కవిత గళమెత్తారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఎంపికై వివిధ దేశాల్లో చదువుకుంటున్న తెలంగాణకు చెందిన విద్యార్థులతో ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్ లో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. దాదాపు 200 మంది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో సదుద్దేశంతో కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. పేద విద్యార్థులకు కూడా విదేశీ విద్య అందాలన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం ఉద్దేశాలకు తూట్లు పొడుస్తున్నదని ధ్వజమెత్తారు.

రెండో విడత నిధులను ఎందుకు విడుదల చేయడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులను ప్రభుత్వం ఎందుకు చులకనగా చూస్తున్నదని నిలదీశారు. స్కాలర్ షిప్ అందక అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దానికోసం వేచి చూస్తున్నారని పేర్కొన్నారు.

కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు కానీ విద్యార్థుల చదువుకు బకాయిలు విడుదల చేయడానికి మాత్రం డబ్బులు లేవా అని ప్రశ్నించారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ మాత్రమే కాకుండా ఇతర స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం విడుదల చేయకపోవడం శోచనీయమని విమర్శించారు.

కాబట్టి తక్షణమే ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి తక్షణమే నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండకట్టి ముక్కు పిండి నిధులను విడుదల చేయించుకుంటామని హెచ్చరించారు.





శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ,ఎంపి వద్దిరాజు రవిచంద్ర ,మాజీ మంత్రులు గంగుల కమలాకర్ ,వి .శ్రీనివాస్ గౌడ్ ,శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ ,మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్ ,నోముల భగత్ ,బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర చారి ,కిషోర్ గౌడ్ ,కార్పొరేషన్ మాజీ చైర్మన్లు పల్లె రవికుమార్ ఆంజనేయ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

గుంటూరు జె కె సి కాలేజీ రోడ్ లో ఉన్న తాడికొండ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు,తాడికొండ నియోజకవర్గ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ గారు గ్రీవెన్స్ డే నిర్వహించి, ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలు అక్కడికక్కడే అధికారులకు ఫోన్లు చేసి పరిష్కరించారు.




ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి గుణదల మేరి మాత చర్చిను సందర్శించారు. మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 100 ఏళ్ల మేరి మాత ఉత్సవాల చరిత్రను అడిగి తెలుసుకున్నారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
07
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, ఫిబ్రవరి 2025 ||

## గ్రీవెన్స్ సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు

**- మంత్రి వాసంశెట్టి వాసంశెట్టి**



**రామచంద్రపురం:** గ్రీవెన్స్ లో స్వీకరించిన సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్యలను శాఖల వారీగా అధికారులకు పంపించడమే కాకుండా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడానికి అధికారులకు సూచనలు చేస్తామని చెప్పారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భీమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**- కుటుంబ సమేతంగా స్వామివారి సన్నిధిలో ఆశీస్సులు తీసుకున్న మంత్రి సుభాష్**

**ద్రాక్షారామ:** ప్రసిద్ధిగాంచిన పంచారామ క్షేత్రం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు శనివారం రాత్రి అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం పంచామృతలతో అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా స్వామివారి నగరోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అలంకరించిన కళ్యాణమూర్తులకు సుముహూర్తంలో ఆలయ వేద పండితులు అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు.

స్వామివారి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం కుటుంబ సమేతంగా కళ్యాణోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్యాణ మండపంలో భీమేశ్వర స్వామి వారికి మాణిక్యమ్మ అమ్మవారికి వివాహం జరిపించారు. పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలు భక్తులు కల్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తిరుపతి తిరుమల దేవస్థానం.భీమేశ్వర స్వామి కళ్యాణం ఉత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన పట్టు వస్త్రములను ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి అల్లు వెంకట దుర్గా భవానికి అందజేశారు.

ప్రతి ఏడాది ఇది సాంప్రదాయపద్ధంగా కొనసాగుతుంది. స్వామివారి కల్యాణ మండపం విద్యుత్ కాంతులతో భక్తులను ఆకట్టుకుంది. భీమేశ్వర స్వామి వారి శివలింగంను ప్రత్యేక అలంకరించారు. భీమేశ్వర స్వామి వారి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మికత సంతరించుకుంది. కళ్యాణ మహోత్సవాలకు సంబంధించి ఆలయ అధికారులు భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేశారు.



## గుండెకు దానిమ్మ రసం మంచిది

దానిమ్మ రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు క్యాన్సర్ నివారణ నుండి మెరుగైన గుండె ఆరోగ్యం వరకు ఉంటాయి.అత్యంత కీలకమైన దానిమ్మ జ్యూస్‌లో ఒకటైన దానిమ్మపండులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి క్యాన్సర్ మరియు ఇతర పరిస్థితులను నివారించడంలో సహాయపడతాయని డైటీషియన్ స్వాతి చెప్పారు .

అడ్వాన్స్‌డ్ బయోమెడికల్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం దానిమ్మ రసం "ఆక్సీకరణ ఒత్తిడి, ఫ్రీ రాడికల్స్ మరియు లిపిడ్ పెరాక్సిడేషన్"ని తగ్గించగలదని కనుగొంది. ఇది కణాల పెరుగుదలను నిరోధించగలదని మరియు యాంటీకార్సినోజెనిక్ ప్రభావాలను కలిగి ఉంటుందని కూడా కనుగొనబడింది.

మీరు హార్ట్ పేషెంట్ అయితే దానిమ్మ రసం మీకు మంచిదా? అవును, దానిమ్మ రసాన్ని మితంగా తాగడం వల్ల గుండె జబ్బులు రాకుండా ఉంటాయి . ఇందులో గుండె ఆరోగ్యానికి సహాయపడే పాలీఫెనోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. 2017 ఫైటోథెరపీ రీసెర్చ్ దానిమ్మ రసం తాగడం వల్ల గుండె జబ్బుల లక్షణం అయిన ఛాతీ నొప్పి యొక్క ఫ్రీక్వెన్సీ మరియు తీవ్రతను తగ్గించవచ్చని కనుగొన్నారు. మీరు ఆశ్చర్యపోతున్నారా, దానిమ్మ రసం ధమనులను శుభ్రం చేస్తుందా, అవును, అది చేస్తుంది.

మీ కిడ్నీల విషయానికి వస్తే దానిమ్మ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటి? దానిమ్మలో పొటాషియం ఉంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని తగ్గించడంలో మరియు మూత్రపిండాల ఆరోగ్యాన్ని నిర్వహించడంలో సహాయపడుతుంది



. యాంటీఆక్సిడెంట్-రిచ్ డైట్ కూడా మీ మూత్రపిండాలను రక్షించడంలో సహాయపడుతుంది మరియు దానిమ్మ రసం యాంటీఆక్సిడెంట్ల యొక్క గొప్ప మూలం

రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు లేదా రక్తపోటు అనేది మీ ధమనులపై రక్తం వేగంగా నెట్టడం, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. దానిమ్మ రసం యొక్క ఆరోగ్య ప్రయోజనాలలో ఒకటి, సీరం ఇనుమును మెరుగుపరచడంలో మరియు రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సహాయపడే కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్‌లను కలిగి ఉండటం , స్వాతి జతచేస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల హైపర్‌టెన్షన్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు.

దానిమ్మలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది మరియు తక్కువ కేలరీల పండు, ఇది బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఎంపిక. ఇది జీవక్రియను పెంచడానికి మరియు శరీరం కొవ్వును కోల్పోవడానికి సహాయపడే పాలీఫెనాల్స్‌ను కూడా కలిగి ఉంటుంది. ఇది మీ బరువును అదుపులో ఉంచుకోవడం ద్వారా వివిధ వ్యాధులను నివారించడానికి మరియు నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది.

ఫుడ్ సైన్సెస్ అండ్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం , 28 ట్రయల్స్‌ను పరిశీలించింది, దానిమ్మ రసం తీసుకోవడం వల్ల %దీవీ×% తగ్గుతుందని మరియు శరీర బరువు తగ్గుతుందని వెల్లడించింది.

మీరు తరచుగా ఇన్ఫెక్షన్లను అభివృద్ధి చేస్తున్నారా? మీరు తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారా? మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడం ద్వారా ఈ సమస్యలతో పోరాడటానికి దానిమ్మ మీకు సహాయపడుతుంది . యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది మరియు వ్యాధులను దూరం చేస్తుంది. ఎల్సెవియర్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం , కోవిడ్ 19 రోగులలో దానిమ్మ రసం యొక్క ప్రభావాన్ని గమనించింది. రసం తాపజనక స్థితిని మరియు CBC ఫలితాలను మెరుగుపరిచినట్లు గమనించబడింది.

దానిమ్మపండ్లు ఆరోగ్యకరమైన సెక్స్ డ్రైవ్‌ను ప్రేరేపిస్తాయి మరియు గర్భధారణకు అవసరమైన ఫోలిక్ యాసిడ్ ఉత్పత్తికి సహాయపడతాయని మీకు తెలుసా? గర్భం దాల్చడానికి ప్రయత్నిస్తున్న స్త్రీలకు దానిమ్మ రసం యొక్క ఉత్తమ ప్రయోజనాల్లో ఇది ఒకటి.

ఇది గర్భాశయానికి రక్త ప్రవాహాన్ని పెంచడంలో మరియు గర్భాశయ లైనింగ్‌ను ప్రోత్సహించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్‌లను కూడా కలిగి ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన గర్భధారణకు ముఖ్యమైనది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-ఎండోక్రినాలజీ అండ్ మెటబాలిజంలో ప్రచురించబడిన ఒక అధ్యయనం , దానిమ్మ రసం తాగడం వల్ల గర్భధారణ సమస్యలను తగ్గించవచ్చని సూచించింది..

# కేజ్రీవాల్ పతనానికి కారణాలు వేయి!

డోనాల్డ్ ట్రంప్‌కి ధన్యవాదాలు! ఆమ్ ఆద్మీ పార్టీ సుదీర్ఘ పాలనకి తెరపడింది! 1998 లో ఢిల్లీ లో అధికారం కోల్పోయిన బీజేపీ కి 28 ఏళ్ళ తరువాత అధికారం దక్కింది!

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి విశ్లేషకులు ఎన్ని రకాల కారణాలు చెప్పినా.. మొదటి ప్రధాన కారణం ని మాత్రం గుర్తించలేకపోయారు!

ఢిల్లీ లో గత 12 ఏళ్లుగా అక్రమంగా ఉంటున్న బాంగ్లాదేశ్, మయాన్మార్ రోహింగ్యాలు వేసిన ఓట్లతోనే కేజ్రీవాల్ గెలుస్తూ వచ్చాడు అన్నది సత్యం!కేజ్రీ వాల్ అధికారం లో ఉన్నంత వరకూ తమని ఎవ్వరూ ఏమీ చేయలేరు అనే ధీమా ఉండేదివాళ్లకి !

కానీ ట్రంప్ ఎప్పుడైతే అమెరికాలో ఉంటున్న అక్రమ వలసదారులని వెనక్కి పంపిస్తాను అని చెప్పడమే కాదు. చేసి చూపించడం మొదలుపెట్టాడో.. భారత్ లో ముఖ్యంగా ఢిల్లీ చుట్టు పక్కల ఉంటున్న కేజ్రీ వాల్ ఓటు బ్యాంక్ లో భయం మొదలయ్యింది! ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తమని కాపాడలేడు అని తెలుసుకొని బీజేపీ కి ఓటు వేశారు! అయితే ఈ చర్య వల్ల వాళ్ళని దేశం నుండి బీజేపీ పంపించదు అని కాదు. కానీ కనీసం బేరం ఆడడానికి పనికి వస్తుందనే ఆశ!

" ప్రపంచం లో ఎక్కడ ఏది జరిగినా, జరగబోతున్నా అది ఇమామ్ లకి తెలిసిపోతుంది! వాళ్లు ఏ దేశంలో ఉంటున్నా వాట్సాప్ ద్వారా సందేశం వస్తుంది "

యమునా నది కాలుష్యం, శీష్ మహల్, లిక్కర్ స్కామ్ లు చిన్న కారణాలు. అక్రమ వలసదారుల భయం అనేది కేజ్రీవాల్ ఓటమికి దారి తీసింది! పోలింగ్ సరళి, గెలిచిన వారి ఓట్లు, ఓడిపోయిన వారి ఓట్లని పరిశీలిస్తే భారీ మెజారిటీ లు నమోదు కాలేదు. మీ దగ్గర గోధుమలు కిలో ఎంత? మా దగ్గర ఇంత. తిరిగి స్వదేశానికి వెళ్ళాల్సి వస్తే అది ఆత్మహత్య తో సమానం అనే భయం మొదటిసారిగా అక్రమ వలస దారులలో వచ్చింది కాబట్టే బీజేపీ కి ఓటు వేశారు.

బెయిల్ మీద ఉన్న కేజ్రీ వాల్ ఎప్పుడైనా తిరిగి జైలుకెళతారు అనే విషయం అక్రమ వలసదారులకి తెలుసు! ఆల్ ఇండియా ఇమామ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాజీద్ రషీది.. బహిరంగం గానే నేను బీజేపీ కి ఓటు వేశాను అని రెండు రోజుల క్రితం ప్రకటించినప్పుడే, కేజ్రీ వాల్ ఓటమి ఖాయం అయిపోయింది!

సాజిద్ రషీది మాటల్లో. అన్ని రాజకీయ పార్టీలు ముస్లిమ్స్ ని ఓటు బ్యాంక్ గా వాడుకుంటున్నాయి తప్పితే చేసింది ఏమీ లేదు! అందుకే నేను బీజేపీ కి ఓటు వేశాను.

రేపొద్దున బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే అక్రమ వలసదారుల ఏరివేత మొదలయితే, ఇదే సాజీద్ రషీది మధ్యవర్తిత్వం చేయడానికి అక్రమ వలస దారుల చేత ఓట్లు వేయించాడు! ఏర్పడితే కాదు కానీ రెండు రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడబోతున్నది!

### బీజేపీ స్ట్రాటజీ!

లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ చేయడం అనేది కేజ్రీ వాల్ ఓటమికి పెద్దగా ఉపయోగపడదు. కానీ అక్రమ వలస దారుల ఓట్లు కేజ్రీ వాల్ ని గెలిపిస్తాయి!

గత డిసెంబర్ నెలలో ఢిల్లీ పోలీసులు కార్డన్ సెర్చ్ పేరుతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆ స్పెషల్ డ్రైవ్ లో ఒక్క రోజులోనే వెయ్యి కి పైగా బాంగ్లాదేశ్ నుండి వచ్చి అక్రమంగా ఆధార్, రేషన్ కార్డులు తీసుకొని ఉంటున్న వారు బయటపడ్డారు!

ఈ విషయం పెద్దగా ప్రచారానికి నోచుకోలేదు కానీ ప్రభావం బాగానే చూపించింది! అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకూ స్పెషల్ డ్రైవ్ జరిగింది! అంతిమంగా ఎంత మంది అక్రమ వలసదార్ల ని గుర్తించారు అనే లెక్కలు బయటపెట్టలేదు ఢిల్లీ పోలీసులు. కానీ ఎంత మంది ఉన్నారో సాజీద్ రషీదా కి తెలుసు. స్పెషల్ డ్రైవ్ పనిచేసింది!

### అంతర్జాతీయ సహాయం అందలేదు!

గత రెండు అసెంబ్లీ ఎన్నికలలో జార్జ్ సోరోస్ నుండి కావాల్సినంత డబ్బు ముట్టింది కేజ్రీ వాల్ కి! మనీ లాండరింగ్ కేసులో కేజ్రీ వాల్ అరెస్ట్ అవ్వగానే జార్జ్ సోరోస్ కేజ్రీవాల్ ని



పక్కన పెట్టేసాడు! జార్జ్ సోరోస్ ఒకవైపు ఎలాన్ మస్క్ నుండి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాడు మరో వైపు పుతిన్ హిట్ లిస్ట్ లో ఉండడం వలన కేజ్రీ వాల్ కి సపోర్ట్ లేకుండా పోయింది!

మరో వైపు ఖలిస్తాన్ గ్యాంగ్ నుండి డబ్బులు రాకపోగా, బండారం బయటపెడతామనే బెదిరింపులు రావడం కేజ్రీవాల్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసింది! ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కేజ్రీ వాల్ బాడీ లాంగ్వేజ్ ఓటమి తప్పదనే సాంకేతాలు కనిపించాయి!

ఎన్నికలలో గెలుపు ఓటములు సహజం! గెలవగానే పిచ్చి వ్యాఖ్యలు చేయకుండా హుందాగా ఉండాలి! కేజ్రీవాల్ బీజేపీ తో పాటు కాంగ్రెస్‌ని కూడా ఎదుర్కోవాల్సి రావడం రాజకీయ తప్పిదం!

### ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు!

బీజేపీ - 48
ఆప్ - 22
కాంగ్రెస్ 00

### బీజేపీకి అతి పెద్ద విజయం ఇది!

### కేజ్రీ వాల్, మనీష్ సిసోడియాలు ఓడిపోవడమే విచిత్రం!

కాంగ్రెస్‌ని దూరం పెట్టడం వలన ఆప్ ఓడిపోయింది అనడానికి ఆధారాలు లేవు. కేజ్రీ వాల్ రెండు సార్లు గెలిచిన న్యూ ఢిల్లీ నియోజకవర్గం లో ( మునుపు గోలే మార్కెట్ గా ఉండేది కానీ నియోజక వర్గ పునర్విభజన తరువాత న్యూ ఢిల్లీ అయింది )ఈ సారి ఓడిపోవడం మాత్రం కాంగ్రెస్ వల్లనే!

బీజేపీ నుండి పర్వేష్ సాహిబ్ సింగ్ పోటీ చేయగా, ఆప్ నుండి కేజ్రీ వాల్, కాంగ్రెస్ నుండి సందీప్ దీక్షిత్ పోటీ చేశారు!

కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ కేవలం కేజ్రీ వాల్ ఓటమి కోసమే పని చేశాడు తప్పితే తాను గెలవాలి అని కాదు!

బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ ఢిల్లీ మాజీ బీజేపీ ముఖ్యమంత్రి అయిన సాహిబ్ సింగ్ వర్మ కొడుకు.

కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ ఢిల్లీ మాజీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కొడుకు. కేజ్రీ వాల్ షీలా దీక్షిత్ మీద ఆవిడ వయసు ని కానీ, మహిళ అని కానీ చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఈ సారి కాంగ్రెస్ తో పొత్తు లేకపోవడంతో సందీప్ దీక్షిత్ కేజ్రీ వాల్ ఓటమి మాత్రమే లక్ష్యంగా పోటీ చేశాడు.

కాంగ్రెస్ సందీప్ దీక్షిత్ కి వచ్చిన ఓట్లు 4,568.. కేజ్రీ వాల్ ఓడిపోయింది 4,089 ఓట్ల తేడాతో! ప్రత్యర్థులని ఎగతాళి చేస్తే ఏమవుతుందో కేజ్రీ వాల్ ఒక లాండ్ మార్క్ గా ఉంటాడు ఎప్పటికీ!

ఈ ఎన్నికలలో కాంగ్రెస్ కి వచ్చేది ఏదీ ఉండదు అని తెలిసే.. సందీప్ దీక్షిత్ కేజ్రీ వాల్ ఓటమి లక్ష్యంగా పనిచేశాడు!

షీలా దీక్షిత్ కుమార్తె అయిన లతిక కూడా, కేజ్రీ వాల్ ఓటమి లక్ష్యంగా సోదరుడితో కలిసి ప్రచారం చేసింది!

నేను మోనార్క్ ని! నన్నెవ్వరూ ఓడించలేరు! నన్ను ఓడించాలి అంటే ఇంకో జన్మ ఎత్తాలి! ప్రధాని మోడీజి ని ఉద్దేశించి కేజ్రీ వాల్ చేసిన ఈ వీడియో ని ఇప్పుడు బీజేపీ వైరల్ చేస్తున్నది!

### భవిష్యత్ ఏమిటి?

ఆప్ పార్టీ శకం ముగిసినట్లే! ఒక వ్యక్తి మీద ఆధారపడి ఉండే ఏ పార్టీ అయినా సరే ఆ వ్యక్తి వల్లనే నాశనం అవుతుంది! సిద్ధాంతం అంటే ఉచిత పథకాలు కావు! కేజ్రీ వాల్ ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదు! కేజ్రీవాల్ ఒక్క స్కూల్ కూడా కొత్తది కట్టలేదు! కేజ్రీవాల్ ఒక్క ఆసుపత్రి కూడా కొత్తది కట్టలేదు!

ఉచిత బస్ ప్రయాణం! ఉచిత విద్యుత్! కానీ ఢిల్లీ వాసులకి కొత్తగా ఒక్క మంచినీటి పైప్ లైన్ వేసి నీళ్లు ఇవ్వలేకపోయాడు. కానీ తన ప్రమోషన్ కోసం 700 కోట్ల విలువ చేసే ప్రకటనలు ఇచ్చాడు పత్రికలకి, టీవి ఛానెల్స్‌కి.

ఢిల్లీ మత ఘర్షణల మీద ఢిల్లీ అసెంబ్లీ సమావేశంలో హిందువుల మరణాల మీద వెకిలి నవ్వులు నవ్విన కేజ్రీ వాల్ ని ఎవరు మరిచిపోగలరు?

స్వాతి మలీవాల్ మీద గూండాల చేత చేయించిన దాడిని ఎవరు మరిచిపోగలరు?

# రేవంత్ రెడ్డి ఐరన్ లెగ్ సీఎం

- మోడీ- బిజెపికి అతిపెద్ద కార్యకర్త రాహుల్ గాంధీనే
- ఢిల్లీ పోయి కాంగ్రెస్‌కు గుండుసున్న తీసుకొచ్చిండు
- రుణమాఫీ కోసం 49,500 కోట్ల రూపాయలు కావాలి
- రైతులంతా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారు
- వికారాబాద్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

**వికారాబాద్:** ఐరన్ లెగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పోయి కాంగ్రెస్ కు గుండుసున్న తీసుకొచ్చిండు.. మహారాష్ట్ర నుంచి కాంగ్రెస్ పార్టీ పతనాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించి ఢిల్లీలో ముగించాడు. రాబోయే రోజుల్లో ఇంకా దాన్ని కొనసాగిస్తాడు. రాహుల్ గాంధీ దేశంలో బిజెపిని గెలిపించి వస్తున్నాడు. ఈ దేశంలో నరేంద్ర మోడీ బిజెపికి అతిపెద్ద కార్యకర్త రాహుల్ గాంధీనే..

కాంగ్రెస్కు ఓటేస్తే రైతుబంధుకు రామ్ రామ్ అని కేసీఆర్ గారు ముందే చెప్పారు. ఆయన హెచ్చరించినట్టే రైతుబంధుకు రామ్ రామ్ అయింది. తెలంగాణ ప్రజలు తిడుతున్న తిట్లు రేవంత్ రెడ్డి వింటే తట్టుకోలేడు. సంవత్సరంలోపే కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారు.

పట్నం మహేందర్ రెడ్డి వెన్నుపోటు కారణంగానే మెతుకు ఆనంద్ ఓడిపోయాడు.మోసగాళ్లంతా పార్టీ నుంచి వెళ్లిపోయారు. ఇప్పుడు నికార్సైన కార్యకర్తలు, నాయకులు మాత్రమే ఉన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ రేవంత్ రెడ్డి సూచనలతోనే సభ నడిపిస్తున్నాడు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మైక్ ఇవ్వడం లేదు.

ప్రజా పాలన అని చెప్పుకునే రేవంత్ రెడ్డి అసెంబ్లీలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మైకివ్వడానికి వణికిపోతున్నాడు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫుట్ బాల్ ఆడుతున్నారు. 100% రుణమాఫీ జరిగిందని ఏ ఒక్క ఊర్లోనైనా రైతులు చెబితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలోనే చెప్పాను. ఇప్పుడు కూడా అదే మాటకు కట్టుబడి ఉన్నాను 25% కూడా రాష్ట్రంలో రుణమాఫీ కాలేదు.

రుణమాఫీ కోసం 49,500 కోట్ల రూపాయలు కావాలి.ప్రెస్ మీట్ లో రేవంత్ రెడ్డి 40 వేల కోట్ల రుణమాఫీ అని తప్పుడు లెక్కలు చెప్పిండు. ఆ తర్వాత క్యాబినెట్ మీటింగ్ లో 31 వేల కోట్ల రుణమాఫీ అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ లో 26 వేల కోట్లు అన్నారు.

మహబూబ్ నగర్ మీటింగ్లో రుణమాఫీ మొత్తం చేశానని 18 వేల కోట్లు ఇచ్చారని ముఖ్యమంత్రి చెప్పిండు.

ఇప్పుడు వరకు 11 వేల కోట్ల రూపాయల కూడా ఖాతాలలో పడలేదని భట్టి విక్రమార్క గారు నిజం చెప్పారు..ఇట్లా 49వేల 500 కోట్ల రూపాయల రుణమాఫీ 11 వేల కోట్ల రూపాయలకు తగ్గింది. చారాను కూడా కాలేదు. అందుకే తెలంగాణ వ్యాప్తంగా రైతులంతా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారు.

సెక్యూరిటీ లేకుండా రేవంత్ రెడ్డి గ్రామాలకు పోతే రైతులు దంచి కొట్టే లాగా ఉన్నారు. కెసిఆర్ ఉంచిన పైసల్నే అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా లాగా రేవంత్ రెడ్డి ఇచ్చిండు. అవే పైసల్ని ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లే ఎలక్షన్



కమిషన్కు ఫిర్యాదు చేసి రైతుల ఖాతాల్లో పడకుండా చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు రైతులకు ఒక్క రూపాయి కూడా రేవంత్ రెడ్డి ఇవ్వలేదు.

టకీ టకీ మని రైతు భరోసా పైసలు పడతాయని రేవంత్ రెడ్డి చెప్పిండు కానీ ఒక రూపాయి రాలేదు.టకీ టకీ మని తులం బంగారం పడలేదు టకీ టకీ మని ఆడవాళ్లకు 2500 సహాయం అందలేదు. టకి టకిమని వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్లు కూడా పడలేదు.

వికారాబాద్ ప్రజలు మంచివాళ్లు. చిన్న చిన్న తప్పుల వల్లనే వికారాబాద్ లో టిఆర్ఎస్ గెలవలేకపోయింది..

మెతుకు ఆనంద్ నిజాయితీగల వ్యక్తి. అవినీతి మురికి అంటనివాడు. మెతుకు ఆనంద్ లౌక్యం నేర్చుకోవాలి. రెండుసార్లు గెలిపించిన వికారాబాద్ ప్రజల రుణం తీర్చుకునే ప్రయత్నం బీఆర్ఎస్ చేసింది. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లా కావాలన్నా ఐదు దశాబ్దాల కలను నిజం చేశాం. వికారాబాద్ ను జిల్లా చేసిన నాయకుడు కేసీఆర్.

6 గ్యారంటీలని అడ్డమైన హామీలు ఇచ్చి రేవంత్ ప్రభుత్వం అధికారులకు వచ్చింది.రేవంత్ రెడ్డి పుణ్యాన మరో 15 ఏళ్ల వరకు తెలంగాణలో ఓట్లు అడిగే పరిస్థితిలో కాంగ్రెస్ ఉండదు. పది పదిహేను రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. వికారాబాద్ నియోజకవర్గంలో ఆరు జడ్పిటిసి లు ఉన్నాయి. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తాము.

టికెట్ ఎవరికి వచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేసే గులాబీ జెండా ఎగరేయాలి. తెలంగాణ ప్రజల్లో బిఆర్ఎస్కు అనుకూలమైన వాతావరణం ఉంది. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, ఫిబ్రవరి 2025 ||





గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లనుంది.

## అఖండ 2: తాండవంలో

# ఆది పినిశెట్టి

14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ ఆది పినిశెట్టి తన కెరీర్‌లో ఒక ఎక్సయిటింగ్ చాప్టర్ ని మార్క్ చేస్తూ, ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రను పోషించబోతున్నారు. సరైనోడు సినిమాలో ఆదిని ఇంటెన్స్ పాత్రలో చూపించిన దర్శకుడు బోయపాటి శ్రీనుతో ఆయన కలిసి చేస్తున్న రెండవ సినిమా ఇది. అన్ని పాత్రలకు గొప్ప ప్రాముఖ్యత ఇవ్వడంలో పేరుపొందిన బోయపాటి, ఆది పాత్రను ఫెరోషియస్ గా రూపొందించారు, ఇది తన కెరీర్‌లో మోస్ట్ ఇంపాక్ట్ పాత్రలలో ఒకటిగా నిలుస్తుంది. ఆది ఈ మూవీలో కొత్త లుక్ లో కనిపించనున్నారు. బాలకృష్ణ, ఆది మధ్య జరిగే ఫేస్ అఫ్ అభిమానులకు ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లింగ్ విజువల్ ఫీస్ట్ అందించబోతోంది. ప్రస్తుతం, ఈ సినిమా షూటింగ్ అన్నపూర్ణ 7 ఎకర్స్ లో ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ నిర్మించిన గ్రాండ్ సెట్‌లో జరిగుతోంది, అక్కడ బ్రెత్ టేకింగ్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సీక్వెన్స్‌ను రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ పర్యవేక్షిస్తున్నారు. బాలకృష్ణ, ఆది పినిశెట్టి ఇద్దరూ ఈ యాక్షన్-ప్యాక్డ్ షూట్‌లో పాల్గొంటున్నారు, వారి పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను తమ సీట్ల ఎడ్జ్ లో ఉంచుతాయి. ఈ సన్నివేశం సినిమాలోని మెయిన్ హైలైట్లలో ఒకటిగా ఉండనుంది.



## త్రిబాణధారి బార్బరిక్

# నీవల్లే సాంగ్

ఈ మధ్యకాలంలో యూనిక్ కాన్సెప్ట్‌తో వస్తున్న సినిమాలు ఆడియెన్స్ మెప్పు పొందుతున్నాయి. నయా దర్శకనిర్మాతల థాట్స్, ప్రెజెంటేషన్ నేటితరం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతోంది. ఇదే బాటలో 'త్రిబాణధారి బార్బరిక్' అంటూ సరికొత్త పాయింట్‌తో రాబోతోన్నారు దర్శకుడు మోహన్ శ్రీవత్స. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహా, సాంచి రాయ్, ఉదయ భాను,సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ పెంచగా.. తాజాగా నీవల్లే లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు రఘురాం అందించిన లిరిక్స్, సిద్ శ్రీరామ్ సింగింగ్ మేజర్ హైలైట్ అయ్యాయి. సాంగ్ లో కనిపిస్తున్న సీన్స్ యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ సాంగ్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి ఇంఫ్యూజన్ బ్యాండ్ ఇచ్చిన మ్యూజిక్-ఆర్ఆర్, కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా వర్క్, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ ప్రత్యేక ఆకర్షణ కానుందని మేకర్స్ అంటున్నారు.



## 'శంబాల' స్వాసిక

# ఫస్ట్ లుక్

లబ్బర్ పందు, పొరింజు మరియం జోస్, సత్తై, అయలుం నానుమ్ తమ్మిల్, ఇష్క్, శుభరాత్రి, వాసంతి, ఆరాట్టు, సీబీఐ 5, కుమారి మొదలైన తమిళ, మలయాళ భాషల్లో నటించి స్వాసిక మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. ఎన్నో కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌లను తన ఖాతాలో వేసుకున్న స్వాసిక ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఆది సాయి కుమార్ హీరోగా సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ 'శంబాల ఏ మిస్టిక్ వరల్డ్'లో స్వాసిక హీరోయిన్‌గా నటించారు. శంబాల సినిమాను షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తుండగా.. యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఇక శరవేగంగా షూటింగ్ నిర్వహిస్తున్న చిత్రయూనిట్ ప్రస్తుతం ఓ అప్డేట్ ఇచ్చింది. వసంత పాత్రలో స్వాసిక శంబాల చిత్రంలో కనిపించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఎరుపు రంగు చీరలో స్వాసిక కనిపించిన తీరు.. ఆమె చూపులు, చుట్టూ ఉన్న వాతావరణం, ఆ పక్షి, దిష్టిబొమ్మ ఇలా అన్నింటినీ చూస్తుంటే సినిమా మీద మరింత ఆసక్తి పెరిగేలా ఉంది. ప్రస్తుతం స్వాసిక సూర్య 45వ చిత్రంలో నటిస్తున్నారు. నితిన్ హీరోగా వస్తున్న తమ్ముడు చిత్రంలోనూ ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. శంబాల చిత్రం ఓ సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో రాబోతోంది.

## తెలుగులో హారిసన్

# ఫోర్డ్ క్లాసిక్ మార్వెల్

థ్రిల్లింగ్ యాక్షన్ సన్నివేశాలు, పవర్ ఫుల్ ఫైట్‌లతో కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ చిత్రం ఫిబ్రవరి 14న విడుదల కానుంది, ఇది ఎమ్‌సియు యొక్క ఆరవ భాగం. లెజెండరీ నటుడు హారిసన్ ఫోర్డ్ పోషించిన రెడ్ హల్క్ పాత్రను పరిచయం చేయడంతో ఈ చిత్రం ఏమి ఈసారి ఏమి చెప్పూపబోతుందో చూడటానికి అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల అవుతుంది. కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ చిత్రీకరణ సమయంలో ఎమ్‌సియులోకి (మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్) అడుగుపెడుతున్నప్పుడు తన అనుభవాన్ని పంచుకుంటూ, ఫోర్డ్ తన పాత్ర యొక్క పవర్ ఫుల్ డైనమిక్స్‌తో పాటు రాజకీయ కుట్రలో మునిగిపోవడం గురించి



చెప్పాడు. కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ హై స్టేక్స్ యాక్షన్‌ను ఆకర్షణీయమైన కథనంతో ఎలా మిళితం చేస్తుందో ఆయన హైలైట్ చేస్తూ, "అవును, దీనికి చాలా పొలిటికల్ థ్రిల్లర్ అంశం ఉంది కొన్ని అద్భుతమైన విషయాలు లు ఉన్నాయి, బలమైన భావోద్వేగ పాత్ర కథ కూడా ఉంది అన్నారు.



# తల లిరికల్ సాంగ్

అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా రూపొందిన సినిమా తల. రీసెంట్ గా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి చేతుల మీదుగా విడుదలైన ఈ మూవీ తమిళ్, తెలుగు ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. చూసిన వాళ్లంతా సూపర్బ్ అని మెచ్చుకుంటున్నారు. రణం తర్వాత అంతకు మించిన బ్లాక్ బస్టర్ ను అందుకోబోతున్నాడు అమ్మ రాజశేఖర్ అనే టాక్ కూడా వినిపిస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'ప్రేమ కుట్టిందంటే' అనే లిరికల్ వీడియో సాంగ్ ను విడుదల చేశారు. పాట వినగానే ఇమ్మీడియెట్ గా కనెక్ట్ అయిపోయేలా ఉంది. బిగ్ బాస్ ఫేమ్ ఎనర్జిటిక్ సింగర్ భోలే షావలీ పాడిన ఈ గీతాన్ని మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజ రాశాడు. విశేషం ఏంటంటే.. ఈ పాటను తమిళ్ లో మల్టీ టాలెంటెడ్ లెజెండరీ పర్సనాలిటీ టి రాజేందర్ పాడారు. ఇలాంటి హుషారైన గీతాలకు టి. రాజేందర్ పెట్టింది పేరు. అందుకే ఈ పాట తమిళ్ లోనూ ఊపేస్తోంది. ప్రధానంగా ఈ పాటను కమెడియన్ ముక్కు అవినాష్ పై చిత్రీకరించారు. ప్రేమలో పడితే ఎదురయ్యే సమస్యలు, కష్టాలు ఎలా ఉంటాయో అతను వివరిస్తున్నట్టుగా ఉంది సాహిత్యం. రణం చిత్రంలో అలీపై చిత్రీకరించిన 'నమ్మొద్దు నమ్మొద్దూ ఆడవాళ్లను నమ్మొద్దూ' అనే పాట ఎంత పెద్ద హిట్ అయిందో అంతకు మించిన హిట్ అయ్యే పాటలా ఉంది. ఈ చిత్రాన్ని ఈ నెల 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయబోతున్నారు.

## ఓటీటీలో "రజాకార్"

బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రజాకార్. ఈ చిత్రాన్ని సమర్‌వీర్ క్రియేషన్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. యాట సత్యనారాయణ దరకత్వం వహించారు. 1940 దశకంలో రజాకార్లు సాగించిన అకృత్యాలకు తెరరూపమిచ్చిందీ మూవీ. గతేడాది మార్చి 15న థియేటర్స్ లో రిలీజై మంచి విజయాన్ని అందుకున్న రజాకార్ సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ప్రతి రివ్యూలోనూ సినిమా మేకింగ్ , సీన్స్ బాగున్నాయంటూ విశ్లేషకులు అప్రిషియేట్ చేశారు. థియేట్రికల్ రిలీజ్ అయిన పది నెలల తర్వాత రజాకార్ మూవీ ఓటీటీలోకి వచ్చింది. గత నెల 24వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న రజాకార్ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. స్టార్ హీరోలతో పోటీ పడుతూ ఈ సినిమా నెం.1 ప్లేస్ లో ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ మినిట్స్ ప్లస్ వ్యూయర్ షిప్ అందుకుని దూసుకెళుతోంది. రజాకార్ వ్యవస్థను నేపథ్యంగా ఎంచుకుని కథే హీరోగా దర్శకుడు యాట సత్యనారాయణ ఈ సినిమాను రూపొందించారు. ఆద్యంతం ఆకట్టుకునేలా రజాకార్ సినిమాను దర్శకుడు యాట సత్యనారాయణ తెరకెక్కించిన తీరు సాధారణ ప్రేక్షకుల నుంచి సినీ ప్రముఖుల దాకా అందరి ప్రశంసలు అందుకుంటోంది.



## 'మజాకా' లాంటి అవుట్ అండ్ అవుట్

# ఎంటర్ టైనర్‌తో రీఎంట్రీ -అన్షు

**పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అన్షు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.**

**మీ పూర్తి పేరు అన్షు అంబానీ నా?**

అంబానీ అనేది చాలా పాపులర్ సర్ నేమ్. అయితే నా ఇంటిపేరు అది కాదు. అసలు అంబానీ అనే పేరు నాకు ఎలా వచ్చిందో కూడా తెలీదు. నా వికీపీడియాలో కూడా అదే పేరు వుంది. అక్కడ ఎలా మార్చాలో కూడా తెలీదు. మీలాంటి వారు ఎవరైనా హెల్ప్ చేస్తే బావుంటుంది.(నవ్వుతూ) నా పేరు అన్షు. నాకు ఇంటి పేరు వుంది కానీ ఆ పేరు ఎక్కడ వాడలేదు. నేను సచిన్ సాగర్ ని పెళ్లి చేసుకున్నాను. ఇప్పుడు అన్షు సాగర్. అయితే సింపుల్ అండ్ స్వీట్ గా అన్షు ని పిలిస్తే హ్యాపీగా ఫీలౌతాను.

**రెండు మూడు సినిమాల తర్వాత మళ్ళీ తెరపై కనిపించకపోవడానికి కారణం?**

నేను 15 ఏళ్లకే ఇండస్ట్రీలో వచ్చేశాను. అప్పటికి అంత ఎమోషనల్ మెచ్యూరిటీ లేదు. ఒకవేళ మన్మధుడు నా 25 ఏళ్ల వయసులో చేసి వుంటే సినిమాల్లోనే కొనసాగడానికి అలోచించేదాన్ని. అప్పటికి నా చదువు కూడా పూర్తి కాలేదు. లండన్ వెళ్ళిపోయాను. కాలేజ్ పూర్తి చేసి మాస్టర్స్ చేశాను. సైకాలజిస్ట్ అయ్యాను. సొంతగా క్లీనిక్ పెట్టాను. 24 ఏళ్లకి పెళ్లి చేసుకున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. ఇది బ్యూటీఫుల్ జర్నీ. మళ్ళీ సినిమాల్లో చేయాలని వుండేది. మన్మధుడు రీ రిలీజ్ కి వచ్చిన రెస్పాన్స్ నాకు చాలా గొప్ప కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఇంట్లో వారి సపోర్ట్‌తో మళ్ళీ ఈ సినిమాతో తెరపైకి రావడం ఆనందంగా వుంది. ఇది గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. ఇప్పుడు చాలా మంది ఫిల్మ్ మేకర్స్ క్యారెక్టర్స్ కోసం సంప్రదిస్తున్నారు. ఇందులో చాలా మదర్ రోల్స్ వున్నాయి. అయితే కేవలం ఒకే తరహా పాత్రలు చేయాలని లేదు. ఈ సినిమా రిలీజ్ తర్వాత దర్శక నిర్మాతలు మరిన్ని వైవిధ్యమైన పాత్రల కోసం అప్రోచ్ అవుతారనే నమ్మకం వుంది.

**మీ రీఎంట్రీ కోసం ఈ కథని సెలెక్ట్ చేసుకోవడానికి కారణం?**

మజాకా లవ్లీ స్టోరీ. నాకు చాలా నచ్చింది. ప్రసన్న గారు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. నవ్వుతూనే వున్నాను. నా క్యారెక్టర్ కు చాలా ఇంపార్టెన్స్ వుంది. చాలా హెవీ రోల్. 23 ఏళ్ల తర్వాత నేను మళ్ళీ తెరపై కనిపిస్తున్న ఈ సినిమా అందరిని అలరిస్తుందని, నా పెర్ఫార్మెన్స్‌ని అందరూ ఇష్టపడతారనే నమ్మకం వుంది.

**20 ఏళ్ల తర్వాత మళ్ళీ సెట్స్ లోకి రావడం ఎలా అనిపించింది?**

చాలా నెర్వస్ ఫీలయ్యాను. న్యూ కమ్మర్ లానే అనిపించింది. అయితే టీంలో అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. రెండు రోజులు తర్వాత అంతా కుదురుకుంది.

**ఇందులో ఛాలెంజ్ గా అనిపించిన ఎలిమెంట్ ఏమిటి?**

తెలుగు లాంగ్వేజ్. తెలుగు పాఠాలు నేర్చుకున్నాను. తెలుగు టీచర్ సురేఖ గారు చాలా ఓపికగా తెలుగు నేర్పించారు. చాలా హోం వర్క్ చేశాను. నేను బ్రిటిష్ ఇండియన్ ని. ఇప్పటికీ లండన్ లోనే ఉంటున్నాను. తెలుగు మాట్లాడటానికి నా వంతు ప్రయత్నం చేశాను. అది మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

**మజాకాలో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?**

నా క్యారెక్టర్ పేరు యశోద. తను హెడ్ స్ట్రాంగ్ స్టబన్ విమెన్. తనకి ఎమోషనల్ పెయిన్ వుంటుంది. అది ఆ పాత్రలో కనిపిస్తుంది. యశోద పాత్రలో లీనం కావడానికి నా వంతు ప్రయత్నం చేశాను.

**డైరెక్టర్ త్రినాథ్ రావు నక్కినతో వర్క్ చేయడం ఎలా ఎలా అనిపించింది?**

త్రినాథ్ లవ్లీ డైరెక్టర్. తనకి ఓర్పు చాలా ఎక్కువ. తనతో వర్క్ చేసినప్పుడు సినిమాకి లాంగ్వేజ్ బారియర్ కాదనిపించింది. తను స్వీట్ పర్సన్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది.

**సందీప్ కిషన్, రీతు వర్మతో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయా ?**

ఉన్నాయి. సందీప్ వెరీ ఫన్నీ అండ్ కూల్. వెరీ నైస్ పర్సన్. రీతు వెరీ స్వీట్ అండ్ గ్రేస్ ఫుల్. మా మధ్య మంచి స్నేహం ఏర్పడింది. మేము కొన్ని బుక్స్ షేర్ చేసుకున్నాం.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144